నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 15, డిసెంబర్ 2022 16 పేజీలు





# సీటు పదిలమేనా?

**మార్పులు, చేర్పులు ఉంటాయంటున్న రాజకీయ నిపుణులు**

**సిట్టింగ్‌లందరికీ సీట్లు ఇస్తామన్న కెసిఆర్**

**అసంతృప్త నేతలకు బుజ్జగింపులు, నామినేటెడ్ పోస్టులు**

శాలిగౌరారం, ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిఎం కెసిఆర్ సిట్టింగ్‌లందరికీ టిక్కెట్ ఇస్తామని ప్రకటించినప్పటి నుండి నియోజకవర్గాల వారీగా అసంతృప్త నేతల బుజ్జగింపునకు ఉప క్రమించారు. నాయకులు సీనియారిటీ, వారి సామాజిక వర్గాల ప్రాతిపదికన నామినేటెడ్ పోస్టులు కల్పిస్తున్నారు. మారుతున్న రాజకీయ పరిణామాలు అనేక సందేహాలకు దారి తీస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయాలలో మార్పులు ఉంటాయని ప్రచారం జోరుగా జరుగుతుండడంతో ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగ్‌ల స్థానాలు పదిలంగా ఉంటాయో లేదో వేచి చూడాలి.



2 లో..



2లో...




# 26లోగా ఓటరు దరఖాస్తులను పరిష్కరించాలి

భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త : ఈ నెల 26 తేదిలోగా ఓటరు దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ఆయన సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో ఓటర్ నమోదు, సవరణలకు సంబంధించిన ఫారం 6,7,8 ఆన్లైన్ డేటా ఎంట్రీ, ఓటర్ జాబితా రూపకల్పనపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయింలో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ జిల్లాలో నూతన ఓటర్ నమోదు, ఓటరు జాబితా సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 26లోపు పరిశీలించి డిస్పోజ్ చేయాలని, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన సూచించారు. ఉపాధి దృష్ట్యా కొంతమంది పట్టణాలలో జీవిస్తున్నప్పటికీ గ్రామాల్లో వారికి ఓటు హక్కు ఉంటుందని, రెండు ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకున్న వివరాలు పరిశీలించి, అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఈఆర్ఓలకు చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో ఉన్న జనాబాకు ఓటర్ల నిష్పత్తి, ఓటర్లలో జెండర్ నిష్పత్తి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. ఓటరు నమోదు సమయంలో ట్రాన్స్ జెండర్లు, వివిధ ప్రత్యేక వర్గాలతో సమావేశాలు నిర్వహించామని,

2 లో..

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మునగాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని బరాఖత్‌గూడెం ప్రాథమిక పాఠశాల, మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం, విజయరాఘవపురం ప్రాథమిక పాఠశాల, బరాఖత్‌గూడెంలో హరితహారం నర్సరీలను బుధవారం జిల్లా కలెక్టర్ హేమంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రణాళికలకనుగుణంగా పాఠశాలలను



2లో...



# యాసంగి వరి నాట్లు ప్రారంభం

**వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు**

**వెదజల్లే పద్దతికి ప్రాధాన్యతనిస్తున్న రైతు**

నడిగూడెం, ప్రభాతవార్త

రైతులు యాసంగి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. అదునులో కరిగట్లు చేసి నారు మళ్లు పోశారు. వ్యవసాయ పనుల్లో భాగంగా యాసంగి వరి నాట్లు వేయడం ప్రారంభించారు. సాగర్ ఎడమ, వ్యవసాయ బావులు, బోర్లు, చెరువుల కింద నాట్లు వేసే కార్యక్రమం ఊపందుకుంది. బోర్లు, బావులు, చెరువుల కింద 1010 రకం వరి విత్తనాలు విత్తగా ఎడమ కాలువ కింద చింట్లు రకం విత్తనాలు వేస్తున్నారు. రైతులు ఎక్కువ శాత ం విత్తనాలు చల్లే

# అస్తవ్యస్తంగా గిరిజన వీధి

**మంత్రి నియోజక వర్గంలో దుస్థితి, పట్టించుకోని అధికారులు**

**ముప్పై సవత్సరాలుగా ఇదే పరిస్థితి**

ఆత్మకూరు (ఎస్), ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి మాకు రోడ్లు వస్తాయని ఆశపడితే ఎనిమిది సంవత్సరాల గడిచిన ఇంకా బురద గుంటలోనే బతుకువాల్సిందేనా అని



2లో...

# సీటు పదిలమేనా

(మొదటి పేజీ తరువాయి..)

అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాల విషయంలో ఎటువంటి మార్పులు ఉండకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సిట్టింగ్‌లకే తిరిగి టిక్కెట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ తప్పనిసరిగా అమలు అయ్యే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటారని పార్టీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. మరో వైపు ముఖ్యమంత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్త నియోజకవర్గాల ఎమ్మెల్యేలను మార్చి కొత్త వారికి అవకాశాలు ఇస్తారన్న ప్రచారం జరుగుతుంది. పార్టీ ముఖ్య నాయకులు మాత్రం ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ ఎమె మ్మెల్యేలలో ఎటువంటి మార్పులు ఉండకపోవచ్చని అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గతంలో 11 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండగా తాజాగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి(కాంగ్రెస్) రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ ఉప ఎన్నికల్లో ఆర్ఎస్ అభ్యర్థి గెలవడంతో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొందడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. రెండు పర్యాయాలు గెలుపొందిన ఎమ్మెల్యేలు, అదే విధంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో బలం చూపించుకునేందుకు బిఆర్ఎస్ పార్టీలోకి యువకులను, నాయకులను చేర్చుకుంటున్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సిట్టింగ్‌లందరికీ టిక్కెట్ ఇస్తామని చెప్పడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయా నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ఆశావహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ముఖ్యమంత్రికి ఇచ్చిన పికె రిపోర్టు కొంత మంది ఎమ్మెల్యేలకు మాత్రమే ప్రజాధరణ ఉన్నదని, వారికి మాత్రమే టిక్కెట్ వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, సూర్యాపేట ఎమ్మెల్యే, మంత్రి జగదీష్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా ముందుకు సాగుతున్నారు. నల్లగొండ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసిన ప్రస్తుత జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు అమిత్‌రెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, చకిలం అనిల్‌కుమార్‌లు నల్లగొండ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్నారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామేలు తుంగతుర్తి ఎమ్మెల్యే నాకే ఇవ్వాలని మీడియా ముఖంగా చెబుతున్నారు. అదే విధంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తనకున్న క్యాడర్‌ను పెంచుకుంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఎమె మ్మెల్యే టిక్కెట్‌ను ఆశిస్తూ టిక్కెట్ దక్కకపోతే ప్రత్యామ్నాయం చూసుకుంటారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. భువనగిరి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఉమా మాధవరెడ్డి కుమారుడు, ప్రస్తుత జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి టిక్కెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. మునుగోడు నియోజకవర్గ టిక్కెట్ ఆశించిన కంచర్ల కృష్ణారెడ్డికి టిక్కెట్ దక్కకపోవడంతో ఒక మాజీ ఎమ్మెల్యేతో కలిసి తిరుగుతూ భవిష్యత్ కార్యాచరణపై ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే రవీందర్‌నాయక్‌కు ప్రస్తుతం జిల్లా ఇంచార్జి భాద్యతలు చేపట్టడంతో వేరే వాళ్లకు అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు సమాచారం. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే టిక్కెట్‌ను అంజయ్య ఆశిస్తున్నట్లు సమాచారం. మిర్యాలగూడ నియోజకవర్గ టిక్కెట్‌కు ఆశించిన తిప్పన విజయసింహారెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్, చింతారెడ్డి శ్రీనివాసరెడ్డికి రైతుబంధు సమితి జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను అర్పించిన ఉద్యమ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ హుజూర్‌నగర్ టిక్కెట్‌ను ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డిలు కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్‌ల కొరకు పైరవీలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేకు అసమ్మతి తలనొప్పిగా మారిందని వాపోతున్నారు. ఆశావహుల సంఖ్య పెరగడంతో టిక్కెట్ దక్కని వారు ప్రత్యామ్నాయం చూసుకుంటున్నట్లు తెలుస్తుంది. సిట్టింగ్‌లకు ఎటువంటి ముప్పు ఉండదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

# 26లోగా ఓటరు దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

వారందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన దివ్యాంగులందికి ఓటు హక్కు కల్పించి, పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేయాలని తెలిపారు. వంద సంవత్సరాలు వయస్సు నిండిన ఓటర్ల వివరాలు క్షేత్రస్థాయిలో దృవీకరించుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో ఆన్లైన్, ఆఫ్‌లైన్ కలిపి 21,733 ఓటరు నమోదు దరఖాస్తులు వచ్చాయని, వీటన్నిటిని ఈ నెల 26లోపు పరిష్కరించి వచ్చే జనవరి 5వ తేదిన ఫైనల్ పబ్లికేషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపెందర్‌రెడ్డి, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపిరెంటెండెంట్ గిరిధర్, డిప్యూటి తహశీల్దార్ సురేష్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి..)

తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరితహారానికి నర్సరీల్లో మొక్కలను ఆరోగ్యవంతంగా పెంచి సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, బరాఖత్‌గూడెం సర్పంచ్ కొప్పుల వీరమ్మ, డీఈవో అశోక్, ఎంఈవో ఎండి సలీం షరీఫ్, టిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో భూపాల్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీధర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు సులోచన, కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరి నాట్లు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

పద్ధతికి మొగ్గు చూపుతున్నారు. ఇప్పటి వరకు పూర్తి అయిన 30 శాతం నాట్లు విత్తనాలు చల్లే పద్దతిలో చేపట్టారు. ఈ స ంవత్సరం అధిక వర్షపాతం నమోదైన సంగతి తెలిసిందే. చెరువులు, బావులు, జలకళను సంతరించుకున్నాయి. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో సకాలంలో ఎడమ కాలువకు నీరు విడుదల చేశారు. ప్రస్తుతం కాలువలో నీరు సరఫరా అవుతుంది. చెరువులు, బావుల్లో నీటి మట్టం ఆశించిన స్థాయిలో ఉంది. దీంతో రైతులు అదునులో యాసంగి వరి నాట్లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెరువులు, బోర్లు, వ్యవసాయ బావుల కింద లావు రకం వరి విత్తనాలైన 1010, సాగర్ ఎడమ కాలువ కింద సన్న రకం విత్తనాలైన చింట్లు వేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వకపోయినప్పటికీ బయట మార్కెట్‌లో మేలు రకం విత్తనాలను రైతులు కొనుగోలు చేసుకుని చల్లుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు విత్తనాలను కొనుగోలు చేసుకుని అదునులో వరి నాట్లు వేసే కార్యక్రమానికి రైతులు ముందుకు వచ్చారు. ఎక్కువగా విత్తనాలు చల్లే పద్దతికి రైతులు మొగ్గుచూపుతున్నారు. నాట్లు వేసేందుకు కూలీలను వినియోగించడం తక్కువ శాతం ఉంది. వానాకాలంలో ఆశించిన పంట దిగుబడి రావడంతో యాసంగి వరి సాగును కూడా అదునులో సాగు చేసి దిగుబడి పొ ందే దిశగా రైతులు చర్యలు తీసుకు ంటున్నారు. వానాకాలంలో పలు రకాల తెగుళ్ల సోకినప్పటికీ వివిధ రకాల మందులను పిచికారీ చేసి తెగుళ్లను అదుపులోకి తీసుకువచ్చి నష్టపోకుండా చూసుకున్నారు. ఈ క్రమంలోనే యాసంగిలో కూడా సకాలంలో వరి నాట్లు వేసి అధిక దిగుబడి పొ ందే దిశగా రైతులు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం రైతుబంధు పథకం కింద పైకాన్ని ఖాతాల్లో జమ చేయకపోయినప్పటికీ అదునులో నాట్లు వేయకపోతే నష్టపోతామనే ఉద్దేశ్యంతో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. ముందు పెట్టుబడి పెట్టి తరువాత అయిన రైతుబంధు పెట్టుబడి పథకాన్ని ఉపయోగించుకోవచ్చనే ఆలోచనలో రైతులు ఉన్నారు. చల్లుడు పద్దతిలో నాట్లు వేస్తుండడంతో కూలీల అవసరం కూడా లేకుండా పోయింది. రైతులే స్వచ్ఛంధంగా విత్తనాలు చల్లుతున్నారు. కౌలు రైతులు కూడా ఉత్సాహంతో ఉన్నారు. వానాకాలంలో ఆశించిన పంట దిగుబడి రావడంతో యాసంగిలో కూడా అధిక దిగుబడి సాధించాలనే ఉద్దేశ్యంతో అదునులో వ్యవసాయ పనులు ప్రారంభించారు. చల్లుడు పద్దతిలో నాట్లు వేయడంతో కూలీ కూడా రైతులకు తగ్గనుంది. పలు చోట్ల కూలీల కొరత కారణంగా చల్లుడు పద్దతిలో వరి నాట్లు వేస్తున్నారు. చల్లుడు పద్దతిలో నాట్లు వేసినప్పటికీ అధిక దిగుబడి పొందవచ్చని రైతులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎడమ కాలువ, బోర్లు, బావులు, చెరువుల కింద యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

# మణుగూరుకు పాలిటెక్నిక్ కళాశాల

## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14:*

పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన బుధవారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. నూతన పాలిటెక్నిక్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులు పాలిటెక్నిక్ విద్య అభ్యసించేందుకు సుదూర ప్రాంతాలకు వెళ్తున్నారని దీనితో పాలిటెక్నిక్ విద్య అభ్యసించే విద్యార్థులకు దూర భారం తగ్గనున్నదని ఆయన తెలిపారు.

# సీనియార్టీ జాబితా సిద్ధం చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

*భద్రాచలం ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో పనిచేయుచున్న ఉద్యోగుల యొక్క సీనియార్టీ జాబితా సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారులు సమన్వయంతో తప్పులు లేకుండా జాబితా సిద్ధం చేయాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐటిడిఏలోని కాన్ఫరెన్స్ హాల్లో జోనల్ లెవెల్ గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ప్రత్యేక సవవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్టీ జోన్‌లోని ఐదు జిల్లాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో పనిచేయుచున్న ఉద్యోగులు సీనియారిటీ జాబితా అనగా హాస్టల్ వెల్ఫేర్ అధికారులు సీనియర్ అసిస్టెంట్లు తదితర పోస్టులలో పనిచేయుచున్న ఉద్యోగులకు సర్వీసులో ఎటువంటి తప్పిదాలు లేకుండా వారికి భవిష్యత్తులో పదోన్నతి కల్పించడానికి ఈయొక్క సీనియార్టీ జాబితా చాలా ముఖ్యమని అన్నారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కృష్ణా నాయక్, మహబూబాబాద్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎర్రయ్య, వరంగల్ డిటిడిఓ ప్రేమకళ తదితరులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా గిరిజన వీధి

(మొదటి పేజీ తరువాయి..)

గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం రామోజీ తండా గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్లలోకి పోవాలంటే మురికి బజారులోనే వెళ్లాలి వరద అంతా ఈ దారి గుండా వెళ్ళవలసిందే,రైతులు సైతం ఈ దారి గుండా వెళ్లవలసిందె. కొన్నేళ్లుగా రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే ఊరిలో ఈ దారి దాటితే సాలు ఊపిరి పీల్చుకుంటారు ఇక ఎడ్ల బండ్లు ఇబ్బంది పడవలసిందే ననిఅంటున్నారు.కాంగ్రెస్ గవర్నమెంట్ లో మా పరిస్థితి ఇంతే ఎన్నాళ్లయిన సిసి రోడ్డు రాదని తెలంగాణ రాష్ట్రం రావాలి మా బతుకులు మారాలని ఎదురుచూసి తెలంగాణా రాష్ట్రం కోసం ఓట్లు వేశామని ప్రత్యేక రాష్ట్రం వచ్చాక మాకు తిప్పలు తప్పినాయి అనుకుని మంత్రి జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో అంత టిఆర్ఎస్ పార్టీలోకి చేరి ఊరంతా తెరాస పార్టీ యే చేశాము మా సర్పంచ్నిని కూడాతెరాస పార్టీ తరుపున ఎట్లగ్రీవం చేసుకున్నాం. ఏకగ్రీవం అయితే అదనంగా బడ్జెట్ వస్తుంది వాడవాడ అభివృద్ధి చేసుకోవచ్చునుకున్నాం కానీ సర్పంచ్ పదవి కాలం దగ్గర పడుతున్నా గాని మా బజార్ కి మోక్షం రాలేదు. మా బ్రతుకులు మారలేదు ఈ మురికివాడలో పారిశుధ్యం లోపం వల్ల దొమలు చేరి మా పిల్లలకు విష జ్వరాలు వస్తున్నాయి అన్ని వీధుల గుండా వచ్చే నీరు మా బజార్లో నిలువ వుంటున్నాయి పారిశుధ్యం అంటే ఇదేనా అని గిరిజనులు అడుగుతున్నారు. మాకు సిసి రోడ్డు లేదు మురికి కాలువ లేదు మా బజార్లో కంపు కొడుతున్న సరే వేరే మార్గం గుండా మా ఇండ్లలోకి వెళ్లే పరిస్థితి. దాదాపు 3 సంవత్సరాల క్రితం మా బజారులో తెరాస కార్యకర్త భూక్యా మల్సూర్ అనే వ్యక్తి చనిపోతే మంత్రి జగదీశ్వర్ రెడ్డి పరమార్శించ దానికి వచ్చినప్పుడు ఆ మురుగు వీధి గుండానే వెళ్ళవలసి పరిస్థితి వచ్చింది అది చూసి మంత్రి మనసు చెలించి ఇక్కడ రోడ్డు శాంక్షన్ చేయమని అధికారులకు చెప్పినట్లుగా గిరిజనులు చెప్తున్నారు అప్పటినుండి ఇప్పటివరకు మంత్రి చెప్పిన అధికారులు అధికారులు నిర్లక్ష్యం చేశారు. 30 సంవత్సరాల నుంచి పడుతున్న బాధను సర్పంచి మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయింది.

మా బతుకులు మారేదెప్పుడు? మాకు ఓట్లు లెవా? మేము ఓట్లు వేయలేదా? మాకు పారిశుద్యం వద్దా?అని గిరిజనులు బాధ వ్యక్తం చేస్తున్నారు.రామోజితండా సర్పంచ్ గుగులోత్ పార్వతి నర్సింహా వివరణ: ఈ విషయాన్ని మంత్రి జగదీశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాము త్వరలోనే రోడ్, సైడ్ కాలువ శాంక్షన్ ఇస్తానన్నారు.

గత 30 ఏండ్ల నుండి ఈ బాధలు పడుతూనే వున్నాం మా మనుమలు మనుమరాండ్లు చాలా సార్లు ఈ బురదలో జారిపడ్డారు మాకు రోడ్ వేయాలి అని ప్రబుత్వాన్ని కోరుతున్నాం.

ఇంటిముందు బురద గుంటల వలన దొమలు బాగావున్నాయి. మా పిల్లలకు ఎప్పుడు తీవ్ర జ్వరాలు వస్తువుంటాయి. యేటా హాస్పిటల్‌లో వేలు ఖర్చు అవుతున్నాయి. మాకు రోడ్ వేసి సైడ్ కాలువ కట్టించాలని ప్రబుత్వాన్ని కోరుకుంటున్నాం.

# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**..... ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కిసాన్‌మోర్చా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి**

*కేతేపల్లి,14,డిసెంబర్, ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో బిజెపి కిసాన్ మోర్చా ఆద్వర్యంలో రైతులతో కలిసి ఆంధోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి అన్నారు.బుధవారం డిమాండ్స్‌తోకూడిన కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో హామి ఇచ్చిన విదంగా లక్షరూపాయల రుణమాఫీ అమలు చేయాలని,ప్రధాన మంత్రి పసల్ భీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ చార్జీలు రైతుల వద్ద వసూలుచేయకుండా చర్యలు చేపట్టాలని,ధరణి పోర్టల్ రద్దు తదితర డిమాండ్‌లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత,కేతేపల్లి మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, జిల్లా



కార్యవర్గ సభ్యులు జటంగి రామచంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్,కోశాధికారి ఐతకొను చంద్రశేఖర్, మండల యువమోర్చా అధ్యక్షులు జటంగి సైదులు,మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు, ఉపాధ్యక్షులు వీరబోయిన నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన ప్రవీణ్‌కుమార్

*చిట్యాల,14,డిసెంబర్, ప్రభాతవార్త:*

చిట్యాలలోని గ్రీన్ గ్రో పాఠశాలకు చెందిన గంగపురం ప్రవీణ్‌కుమార్ జాతీయ స్థాయి జూనియర్ త్రోబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. హైద్రాబాద్ లోని నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర స్థాయి త్రోబాల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఈ నెల 24నుండి 30వరకు జార్ఖండ్‌లోని రాంచిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ తరుపున ప్రవీణ్ ఎంపికయ్యాడు. ఈ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి ప్రవీణ్‌కుమార్‌ను అభినందించారు.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంఓల పాఠశాల



చైర్మన్ బండ వీణ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏఓ పోలగోవర్ధన్, వ్యాయామ ఉపాద్యాయుడు గంగాపురం రాము, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*చండూరు,14,డిసెంబర్, ప్రభాతవార్త:*



బాలకార్మిక వ్యవస్థకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పడమటితాళ్ల గ్రామసర్పంచ్ మేకల వెంకన్న అన్నారు.బుధవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవద్దని,అదేవిదంగా బాల్యవిహాలనునిర్మూలించాలని అన్నారు.18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, మౌనిక, పంచాయితీ కార్యదర్శి లింగస్వామి, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు,తదితరులు పాల్గొన్నారు.

## గోశాలను ప్రారంభించిన యుగతులసి చైర్మన్ శివకుమార్

*చండూరు,14,డిసెంబర్, ప్రభాతవార్త:*

ఆవులను రక్షించాలని,వాటిని పూజించాలని యుగతులసి చైర్మన్ కొలిశెట్టి శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని బంగారు గడ్డలో బుధవారం గోశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఎరువు లేని పంటలను కాల్చవద్దని ,ఆవు పేడ మంచి సేద్రీయ ఎరువు అన్నారు. పంటలను కాల్చడం వల్ల భూమిలోని సూక్ష్మజీవం పోతుందని అన్నారు. ప్రతి గ్రామంలో గోరక్షణ చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో గోశాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివం విజయ రామారావు, మకబ్, కె.సంగేశ్వర చారి,నాగార్జున, మాదగోని శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*నల్లగొండ టౌన్,14,డిసెంబర్, ప్రభాతవార్త:*



తెలంగాణ కాం గ్రెస్ ఎన్నికల వ్యవహారకర్త సునిల్ కనుగోలు కార్యాలయాన్ని ధ్వంసంచేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం నల్లగొండ పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పిసిసిఅధికార ప్రతినిధి కైలాష్‌నేత మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ డ్రామాలు సురభినాటకాలను తలపిస్తున్నాయని అన్నారు. తెలంగాణ అస్థిత్వాన్ని చంపి రాష్ట్రాన్ని దోచుకుని నరేంద్రమోడికి జిఎస్టీల రూపంలో కట్టడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఢిల్లీ వెళ్లారని అన్నారు. కాంగ్రెస పార్టీ అధికారంలోకి రాగానే కెసిఆర్ కుటుంబం జైలుకే అని ఆయన అన్నారు.

## వంగపల్లి అంజయ్య స్వామిని హర్యానా ప్రభుత్వం గుర్తించడం సంతోషకరం

*యాదగిరిగుట్ట ,డిసెంబర్ 14 ప్రభాతవార్త*



మూడు దశాబ్దాలకు పైగా సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిరంతరం కొనసాగుతున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామిని హర్యానా ప్రబుత్వం గుర్తించి అవార్డులతో సత్కరించడం సంతోషకరమని బిజెపి యాదాద్రి బువనగిరి జిల్లా సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాసులు అన్నారు. బుధవారం యాదగిరి గుట్టలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన వంగపల్లి అంజయ్య స్వామిని సన్మానించి అభినందించిన సందర్భంగా మాట్లాడారు. మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించి ఆధ్యాత్మికంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు వంగపల్లి అంజయ్య స్వామి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని రచ్చ శ్రీనివాసులు కోరారు.

## ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి

**..... ఎడం కైలాసం**

*చండూరు,14,డిసెంబర్, ప్రభాతవార్త:*



ఫార్మ కంపెనీ పనులు ఆపించి అను మతులు రద్దు చేయాలని ఎడం కైలాసం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి బుధ వారం వినతిపత్రం అందజేశారు. గ్రామ సర్పంచ్,కార్యదర్శి ద్వారా పలు మార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ అలసత్వం వహిస్తున్నారని,ఫార్మా కంపెనీ పనులు రాత్రి వేళ్లల్లో చేస్తున్నారని అన్నారు.ఈ కంపెనీవల్ల చేనేత గీత కార్మికులు తమ ఉపాధి కోల్పోతారని,కనీసం పశువులు నీళ్లు తాగే పరిస్థితి లేదని ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు విన్నవించారు.ప్రజలు ,పశువులు, కాలుష్యకోరల్లో చిక్కుకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు.ఈ విషయంపై కలెక్టర్ వెంటనే స్పందించారని, సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామి ఇచ్చినట్లు కైలాసం తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి

*అడవిదేవులపల్లి,14,డిసెంబర్,ప్రభాత వార్త:*



మండల పరిధిలోని నడ్డిగడ్డ గ్రామ పంచాయితీ జాలకోటి తండావాసి బిచ్చ(70) మంగళవారం అకాల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మండల ఎంపిపి ధనావత్ బాలాజి నాయక్ బుధవారం బిచ్చుపార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంపిపి వెంట జెడ్‌పిటిసి కుర్ర సేవ్యా, గ్రామ సర్పంచ్ సామ్యనాయక్, జైలాల్, మాజి ఎంపిపి హాతీరాం నాయక్; ధర్మ నాయక్, లక్ష్మణ్,శ్రీను, శంకర్ఉన్నారు.

## ఆకస్మిక తనిఖీ

**పోలీస్‌స్టేషన్ రికార్డులు పరిశీలించిన డిఎస్పి**

*కేతేపల్లి,14,డిసెంబర్,ప్రభాత వార్త:*



కేతేపల్లి పోలీస్ స్టేషన్‌ను నల్లగొ ఒడ డిఎస్పీ నర్సింహారెడ్డి బుధవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత నేరస్తులపై నిఘా పెట్టి, నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాలిగౌరారం సిఐ రాఘవరావు పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రీడోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

*కేతేపల్లి,14,డిసెంబర్,ప్రభాత వార్త:*



కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా క్రీడల నిర్వహణ కమిటివారు క్రీడలకు సంబందించిన కర పత్రాలను, గోడ పత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మందడి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ కొండ సరిత సైదులు, మాజి సర్పంచ్‌లు పాల్వాయి వెంకట్‌రెడ్డి, అలుగుబెల్లి లక్ష్మి సంజీవరెడ్డి, ఎంపిటిసి సుదీరెడ్డి సంధ్య వెంకటరెడ్డి,వార్డు సభ్యులు,చింతమల్ల శేషు, కంచనపల్లి రవి,నారగోని సైదులు, ఎరకచర్ల వెంకన్న, ఆదిముళ్ల కోటేష్, మోతకట్ల లక్ష్మారెడ్డి, ముడిరెడ్డి సుదాకర్‌రెడ్డి,చింతమల్ల సైదులు,ఏడాకుల కోటయ్య, లకపాక పెద్ద వెంకన్న, లింపల్లి పాండయ్య, లింగంపల్లి వెంకన్న, చింతమల్ల భక్షం, ముల్క శ్రీనివాస్‌రెడ్డి,ఇరుగు ధనరాజ్,లకపాక ఉపేందర్, కంచర్ల వీరయ్య, పిట్టల గట్టయ్య, గుంటి నరేష్,కీర్తి రాములు, ఏర్పుల వెంకన్న, కొండ కృష్ణ, మూల్క కృష్ణారెడ్డి, కొండ పాపయ్య, పాల్వాయి జానయ్య, ఆదిముల చిన్న సైదులు, మేకల నరేష్, గండమల శంకర్, వలమల విశేషం, మోతకట్ల భిక్షంరెడ్డి, కకుట్ల రాములు, కుంచం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార లోపం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

*జనగామ టౌన్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోషకాహార లోపంగల పిల్లలను పరీక్షించుటకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ కల్పనాదేవి పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఏసీడీపీవో విక్టోరియా,



ఆరోగ్యసిబ్బందితో కలిసి బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా స్థానిక సత్రం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఉపజిల్లా వైద్యా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కరుణశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ కరుణశ్రీ పోషకాహార లోపంగల పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియచేశారు. పోషకాహార లోపంతో పిల్లల్లో శారీరక, మానసిక పెరుగుదల లోపిస్తుందని తెలియచేశారు. అనంతరం డాక్టర్ కల్పనాదేవి పోషకాహార లోపం గల పిల్లలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యసిబ్బంది క్రమంతప్పకుండా పిల్లలను పరీక్షించి లోపాలుంటే తదుపరి పరీక్షలకోసం ఆరోగ్యకేంద్రానికి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ జూకంటి లక్ష్మీ శ్రీశైలం, సామాజిక ఆరోగ్య అధికారి ఎంఎం.రహమాన్, డీపీహెచ్ఎన్‌వో రమాదేవి, ఏఎన్ఎం అనిత, అంగన్‌వాడీ టీచర్ వేముల స్వర్ణలత, ఆశ వర్కర్లు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా తీర్మాణం

*జనగామ టౌన్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చూడాలని తీర్మాణం చేసినట్లు జనగామ పట్టణ బీఆర్ఎస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు తెలిపారు. జనగామ పట్టణంలోని 30వ వార్డులో బూత్‌లెవల్ కమిటీల నిర్మాణంకోసం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఊడుగుల నర్సింహులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు పెన్షన్లు ఇండ్లు లేనివారికి ఇండ్లు కట్టించుట తదితర సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలని సమావేశంలో తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బుధవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వివాహ దినోత్సవం సందర్భంగా శుభాకంక్షలు తెలియచేశారు. సమావేశంలో తిప్పారపు ఆనంద్, మిద్దెపాక లెనిన్, తిప్పారపు విజయ్, గడిపె రాజు, పులిభరత్, బొల్లం సుభాష్, ఉప్పుగల రమేష్, బొట్ల రమేష్, నల్లసాయి, నమిలే శంకర్, మెంట నర్సింగరావు,మ ఆదారపు మరియా, బొల్లం లక్ష్మీ, తిప్పారపు టింకు తదితరుల పాల్గొన్నారు.



## తప్పుడు ప్రచారాలను మానుకోవాలి

*నర్సింహులపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త*

తప్పుడు ప్రచారాలను మానుకోవాలని వైస్ఎంపిపి దేవేందర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గ్రామంలో అకేరువ ాగుపై నిర్మించిన ఆనకట్ట షెటర్లు పటిష్టంగా ఉన్నాయని,ఎవ్వరుకూడ షెటర్లు తీయలేదని ఇట్టి చెక్‌డ్యాం విషయంపై కాంగ్రేస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. ఇసుక రవాణాకు బిఅర్ఎస్ నాయ కులకు ఏలాంటి సంబందం లేదన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేస్తున్న అభివృద్దిని చూసి ఓర్వలేకనే ఇలా తప్పువు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి తప్పువు ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షులు రామన్నగౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మినారాయణ, వార్డు సభ్యులు జంపయ్య, రవి, పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

తెలంగాణ కాంగ్రెస్ స్ట్రాటజీ అండ్ సోషల్‌మీడియా వార్‌రూమ్, కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కార్యాలయంపై పోలీసుల దాడి అలాగే సీజ్‌చేయడం పట్ల నిరసనగా డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా శిరీష్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతిపై ప్రజలకు తెలియచేస్తూ చైతన్యపరుస్తుంటే ఓర్వలేక టీఆర్ఎస్‌ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అరెస్టుల ద్వారా అణచివేస్తుందని విమర్శించారు. రాబోయేరోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని శిరీష్‌రెడ్డి హెచ్చరి ంచారు. రాస్తారోకో చేస్తున్న వారిని పోలీసులు అరెస్టుచేసి వారి సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, జిల్లానాయకులు కొలిపాక సతీష్, సాధం గట్టయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగాపురం వెంకట య్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నలిమెల ఏలియా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల తిరుపతి, నునావత్ సుమన్‌నాయక్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, మండలనాయకులు నక్కపాపయ్య, చేపూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

**-యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా..:**

**పాలకుర్తి..:**

కాంగ్రెస్ వ్యూహకర్తసునీల్ కార్యాలయం పై పోలీసుల దాడి సీజ్‌చేయడంపట్ల నిరసనగా బుధవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎం.హరీష్ బైరు భార్గవ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకను అరెస్టుల ద్వారా అణచివేస్తుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అరెస్టుచేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్ర మంలో కారుపోతుల శ్రీనివాస్, భాసనకర్, మహేష్, నీరటి చంద్రయ్య, శ్రీకాంత్, బత్తిని అశోక్, గడ్డం బాబు, శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ బోడ మహేందర్, రాజు, ప్రశాంత్, గణేష్, అనిల్, రమేష్ పాల్గొన్నారు.



## డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వనంటున్న తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

### -కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అర్హులైన దళిత, మైనార్టీ, ఒంటరి మహిళలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వనంటున్న లింగాలఘణపురం తహసీల్దార్‌పై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కేవీపీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత అన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా లలిత మాట్లాడుతూ లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల జాబితాలో పేరు ఉన్నా కూడా తహసీల్దార్ నీకు అధికారం లేదు నువ్వు అడగకూడదు ఒంటరి మహిళలకు ఇండ్లు ఇవ్వాలా అని, ఏం చేసుకుంటావో చేసుకో అని తహసీల్దార్ దుర్భాషలాడడం విచారకరమన్నారు. కూలీపనిచేసుకుంటు జీవనం కొనసాగిస్తున్న ఒంటరి మహిళలకు ఇండ్లు వద్దా అని ప్రశ్నించారు. మహిళలను గౌరవంగా చూడాల్సిన అధికారి మహిళలపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా తహసీల్దార్ మాటలను వెనక్కి తీసుకోవాలని మహిళలకు వెంటనే క్షమాపణ చెపిప ఆ మహిళలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్‌చేశారు. లేనియెడల కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మబ్బు ఉప్పలయ్య, మేడ శోభ, దుక్కిపాటి మేరీ, ఎండి అతియ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం పాదయాత్ర.. ధర్నా

*లింగాలఘణపురం, డిసెంబరు14 ప్రభాతవార్త :*

ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం పెద్దఎత్తున లింగాలఘణపురం మండలం కుందారం క్రాస్‌రోడ్డునుంచి జనగామ జిల్లాకలెక్టర్ కార్యాలయం వరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ పాదయాత్ర, ధర్నా కారక్రమానికి వ్యవసాయ కారినమక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ అధ్యక్షత వహించగా ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు ఎండి.అబ్బాస్, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం ఆగదని వారు ఈసందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో భాగంగా నిరుపేదలు చేస్తున్న భూమి, ఇళ్లస్థలాల పోరాటం చట్టవ్యతిరేకమైంది కాదని, ఇది రాజ్యాంగబద్దమైన పోరాటమని వారన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు చేసిన వాగ్ధానాన్ని మరిచిపోవడం మూలంగానే ప్రజలు ప్రత్యక్ష పోరాటంలోకి వస్తున్నారని, ఇప్పటికే జిల్లాలో రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని, పోగా మిగిలినటువంటి భూములను దక్కించుకోవడం కోసం పేదలు చేస్తున్న ఈ న్యాయమైన పోరాటానికి చట్టబద్దత ఉండదని వారు గుర్తుచేశారు. ప్రభుత్వాలే గనక ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకుంటే పేదలకు ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. జిల్లాలోని నెల్లుట్ల -పటేల్‌గూడెం, చిలుకూరు మండలంలోని రాజవరం గ్రామంలో పేదలు చేస్తున్న పోరాటాన్ని గుర్తించాలని, వారికి అట్టి భూమిలో ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలని వారు అధికారులను డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ అది ప్రభుత్వ భూమేనని, పై అధికారులతో మాట్లాడి పేదలకు ఇస్తామని అన్నారు. ధర్నా అనంతరం వ్యవసాయ కార్మికసంఘం నాయకులు పేదల తరుపున ఇచ్చిన వినతిపత్రాన్ని కలెక్టర్ తరుపున జనగామ ఆర్డీవోకు అందచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోటి దేవదానం, బొట్లశేఖర్, నాయకులు గంగాపురం మహేందర్, కుమార్, ఉపేందర్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జలశుద్ది కేంద్రానికి శంకుస్థాపన

*పాలకుర్తి డిసెంబరు14 ప్రభాతవార్త :*



విద్యార్థులకు ఆరోగ్యకరమైన తాగునీరు అందించాలనే సదుద్దేశంతో మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1994బ్యాచ్ మిత్రులు 1లక్ష రూపాయల ఆర్థికసాయంతో చేపట్టి జలశుద్ధికేంద్రానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో 1994బ్యాచ్ పూర్వ విద్యార్థులందరు కలిసి తమంతు సహాయం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీరమనేని వెంకటేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాస్, మామిండ్ల సోంమల్లు, నాగరాజు, డీవీఆర్‌శర్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా ఆఫీస్‌పై దాడి అమానుషం



**హాలియా, ప్రభాతవార్త.**
ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టింగ్స్ పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆఫీస్‌పై పోలీసులు దాడులు చేయడం అమానుషమని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని ప్రధాన సెంటర్‌లో టీపీసీసీ రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు, మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి ఆదేశా మేరకు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పోలీసులు దాడి చేయడం చాలా బాధాకరమని తక్షణమే అరెస్ట్ చేసిన ముగ్గురు సిబ్బందిని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో మరెన్నో ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు శాగం పెద్దిరెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌యాదవ్, పోదిల కృష్ణ, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, మజహర్‌మొయినుద్దీన్, సబావత్ పాండునాయక్, భానుచందర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, లాలునాయక్, వెంకటేశ్వర్లు, దుండిగల నర్సింహ, కొరెండ్ల నర్సింహ, సతీష్, బొంగరాల ఏసురాజు, గోవర్ధన్‌రెడ్డి, అజ్జు, సాజిద్, అనంద్, గిరి, రంజిత్, రాంరెడ్డి, పానుగంటి కోటయ్య, యాదయ్య, అశోక్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఊగిసలాటలో రుణమాఫీ నిధులు

### ఉసూరుమంటున్న అన్నదాతలు

### రుణాలు చెల్లించాలని లీగల్ నోటీసులు



**గుండాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**
చేతిలో చిల్లిగవ్వలేదు.. చేసుకు సేద్యం చేద్దామంటే పెట్టుబడులు లభించక అన్నదాతలు అరిగోసలు పడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు రుణమాఫీ నిధులు జమ అవుతాయని కొండంత ఆశతో నిరీక్షణ చేస్తున్న అన్నదాతల ఆశలు అవిరైపోతునా ్నయి. తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించలేక బక్కచిక్కిన బక్క రైతులు గుండెలు బాధుకుంటున్నారు. గతంలో రుణమాఫీ చేస్తామని చేసిన ప్రకటన మేరకు ఏకకాలంలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమచేయడంలో వ్యవసాయ రైతాంగానికి ఎంతో ఉపశమనం కలిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామి నాలుగేళ్లు గడిచిపోతున్నా కంటితుడుపు చర్యగా కొంతమంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమచేసింది. ఏ రైతు ఖాతాలో ఎంత రుణమాఫీ నిధులు జమ అయ్యాయో తెలియని అయోమన పరిస్థితులు నెలకొనా ్నయి. వాస్తవంగా రుణమాఫీ నిధుల్లో రూ.25 వేల లోపు ఒక దఫ, 50 వేల లోపు రెండవ దశ, 75 వేల లోపు మూడవ దశ, రూ.లక్ష లోపు నాలుగవ దశా రైతుల ఖాతాల్లో జమచేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీచేసింది. తొలివిడత రూ.25 వేలలోపు రుణాలు తీసుకుని డిసెంబర్ 11, 2018లోపు చెల్లించని రైతులకు పూర్తిస్థాయిలో చెల్లించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయినా నేటికీ అనేక మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమకాని సంఘటనలు సైతంలేపోలేదు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,03,524 మంది రైతులు రుణమానికి అర్హతసాధించగా అందులో 11,006 మంది రైతులు రూ.25 వేలలోపు రుణాలు కలిగిఉన్నట్లు అధికారులు తేల్చారు. ఇందులో 2020 మే నెలలో 6828 రైతులకు సుమారుగా రూ.10.02 కోట్లు జమచేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. క్షేత్రసా ్థయిలో పంట రుణాలు ఇచ్చిన బ్యాంకర్లు ఏ రైతుకు మాఫీ జరిగిందో వెల్లడించడానికి సదరు బ్యాంకులు సైతం నవాలక్ష కొర్రీలు పెడుతున్నారు. రూ.25 వేలలోపు పంట రుణాలు తీసుకున్న మరో 4178 మంది రైతులకు సుమారుగా రూ.9 కోట్ల నిధులు జమకావాల్సినట్లు తెలిస్తుంది. తీసుకున్న రుణాలు మాఫీకి నోచుకోక ఒకవైపు, పంట రుణాలు తిరిగి చెల్లించాలంటూ అపరాద వడ్డీలతో కలిసి బ్యాంకులు లీగల్ నోటీసులు పంపిస్తూ వ్యవసాయ రైతాంగాన్ని తీవ్ర బయాందోళనకు గురిచేస్తున్నారు. బ్యాంకు నోటీసులు అందుకున్న చేతిలో చిల్లిగవ్వలేని నిరుపేద రైతులు తమగోడు ఎవ్వరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వాణిజ్య బ్యాంకులు ఏ రైతుకు ఎంత రుణం ఇచ్చామో, వాటికి ఎంత వడ్డీలు అయ్యాయో కనీస సమాచారం చెప్పకుండా ప్రభుత్వం వ్యవసాయ రైతాంగాన్ని ఆదుకోవడానికి రైతుబంధు కింద అందిస్తున్న నిధులను సైతం పంట రుణాల బకాయిలకు దారిమళ్లిస్తున్నారు. రుణపరపతి పెరగక ఒకవైపు, సేద్యానికి పెట్టుబడి లభించక మరోవైపు వ్యవసాయ రైతాంగం అన్నమోరామచంద్ర అని అవస్థలు పడుతున్నా కనికరం చూపే నాదుడే కరువయ్యాడు. ప్రభుత్వం రెండవ విడత రూ.50 వేల రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు ఆదేశాలు జారీ అయినా నేటికి ఏఒక్క రైతుకు రుణమాఫీ నిధులు జమ అయినాయో సమాచారం తెలియనీయకుండా బ్యాంకర్లు ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఏకకాలంలో రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులను జమచేస్తే సంస్థాగతంగా మరింత బలోపేతం అవుతామని అధికార పార్టీ నేతలు సైతం అభిప్రాయపడుతున్న సందర్భాలు సైతంలేకపోలేదు. రైతుబంధు నిధులు రాక ఒకవైపు, రుణమాఫీ నిధులు జమకు నోచుకోక మరోవైపు అల్లాడుతున్న కర్షకులకు ఏమేరకు అపన్నహస్తం అందించి బాసటగా

# పోలీసులు దాడిచేయడం హేయమైన చర్య

**రామన్నపేట, డిసెంబరు14 ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కార్యాలయంపై పోలీసులు దాడి చేయడం హేయమైన చర్యని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. దాడిని నిరసిస్తూ బుధవారం స్థానిక సుభాష్ సెంటర్లో సీ.యం కే.సీ.ఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సి న పోలీసులు కే.సీ.ఆర్ ఆదేశాల మేరకు సుమారు 200మంది పోలీసులు కార్యాలయంపై దాడి చేసి లాప్‌టాప్‌లు,ఇతర కంప్యూటర్ సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యంలో ప్రజా హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఆదినుండి కులాలకు, మతాలకు అతీతంగా కష్టపడి పనిచేసే వారికి సముచిత అవకాశాలు అభిస్తాయన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన తనకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం సంతోషకరమైన విషయమని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని అదికారంలోకి తేవడానికి పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వివరించారు. టీఆరెస్, బి.జె.పి పార్టీలు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలకు వివరిస్తామని, పార్టీలో ప్రధాన కార్యదర్శి పదవి వరించినందుకు పార్టీ జాతీయ అద్యక్షులు ఖర్గేకు, సోనియాగాంధీకి, రాహుల్ గాంధీ, రాష్ట్ర అద్యకులు రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డిలకు ఆయన కృతజతలు తెలియజేసారు. అనంతరం కార్యకర్తలు మల్లయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తాటిపాముల శేఖర్, మాజీ ఎం.పి.టీ.సి సాల్వేరు అశోక్, పార్టీ పట్టణ అద్యకులు ఎం.డి జమీరుద్దీన్, నాయకులు సంగిశెట్టి సాయిబాబ, తాటిపాముల జంగయ్య, సంగిశెట్టి బాబు, ఎం.డి ఎజాస్, గుర్కు శివ, బాదె భిక్షం, నంగునూరి యాదయ్య, మహ్మద్ జాని, బొడ్డు శంకరయ్య, బట్ట కృష్ణమూర్తి, నోముల లింగస్వామి, బోయపల్లి మల్లేష్, గురజాల మహేష్‌రెడ్డి, బొడ్డు రాములు, చెరుకు కృష్ణ, మేడి ఎల్లయ్యలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా నిత్యావసర వస్తువుల పంపిణీ



**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 14:**
మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ జన్మదినం సందర్భంగా పీఆర్‌టీయు జిల్లా నాయకులు మందా సైదులురావుగౌతమ్ సహకారంతో బుధవారం దివ్యాంగులకు ఉచితంగా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పీఆర్‌టీయు టీఎస్ అనుముల మండల మాజీ అధ్యక్షులు నెమలి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు దైవసమానులని వారి సేవలో పీఆర్‌టీయు ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. అనంతరం దివ్యాంగులను శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేవారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచికంటి మధుసూదన్, కొంగరి సత్యనారాయణ, మారం రవీందర్, నరందాస్ దుర్గాప్రసాద్, పేర్ల రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కాంగ్రెస్ నిరసనలు



**పెద్దవూర, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ వార్‌రూమ్‌పై పోలీసుల దాడిని నిరసిస్తూ తెలంగాణ కాంగ్రెస్ టీపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపులో భాగంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రోడ్డుపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిలారి మురళీకృష్ణ, సీనియర్ నాయకులు పూరె వెంకన్న, కోట అంజి, సతీష్, బొడ్డు శంకర్, రంజాన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**మాడ్గులపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**
భారతీయ రాష్ట్ర సమితి మాడ్గులపల్లి మండల బిసిసెల్ అధ్యక్షుడు కాకునూరు లక్ష్మీవెంకన్నగౌడ్‌ల ఏకైక పుత్రుడు కాకునూరు కోటేష్‌గౌడ్ వివాహం కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామానికి చెందిన వేములకొండ అనసూర్యవెంకన్నగౌడ్‌ల ఏకైక పుత్రిక ఉమాతో బుధవారం మండల కేంద్రంలోని పంక్షన్‌హాల్‌లో జరిగింది. వివాహ వేడుకల్లో భారతీయ రాష్ట్ర సమితి మండల అధికార ప్రతినిధి పగిళ్ల సైదులు, సోషల్ మీడియా మండలాధ్యక్షుడు, ఎంపిపి కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, ఎండి ఖాసీం, పాత్రికేయుడు రవి, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త**
పంతంగి గ్రామంలో ఇటీవల తాటిచెట్టుపైనుంచి పడి మృతి చెందిన గీత కార్మికుడు సిద్దగోని రాములు కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి సహకారంతో సమకూర్చిన రూ.20 వేల నగదును బుధవారం మృతుని కుటుంబ సభ్యులను టిసిఎస్ అధ్యక్షులు ముద్దం శంకరయ్య, దూదల యాదయ్య, పల్లె మల్లయ్య సమక్షంలో పరమార్శించి మృతుని భార్య సుశీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాతి స్వామి, బాలగోని గణేష్, నాతి గణేష్, దూదల భిక్షంగౌడ్, అంతటి అశోక్, రాయగిరి కిష్టయ్య, అంజయ్య, వెంకటేశం, అంతటి దేవయ్య పాల్గొన్నారు.

## ధనుర్మాస ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

*మేళ్ళచెరువు డిసెంబర్ 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం జరిగిన ధనుర్మాస ఉత్సవముల కమిటిసభ్యుల సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని నర్సింహాచార్యులు మాట్లాడుతూ ఈనెల 16వతేది నుండి జనవరి 15వ తేది వరకు 30రోజుల ధనుర్మాస ఉత ్సవాలకు భారీ ఏర్పాట్లు చేశామని, గ్రామ ప్రజలంతా ప్రతిరోజు ఉత్సవ కార్య క్రమాలలో పాల్గొని దైవానుగ్రహం పొందాలని కోరారు. ప్రతిరోజు తెల్లవారుజామున 4గంటల నుండి ఉదయం 7 గంటల వరకు దైవనామస్మరణ, భజనలు, అభిషేకములు, గుడిసేవలు ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి రా త్రి 9 వరకు కుంకుమపూజలు, దైవనామస్మరణలు, భజనలు, అభిషేకములు, పల్లకీసేవలు, ప్రతినిత్యం 30 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. 16వ తేది గోమాతపూజ, గణపతిపూజతో ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమాలలో సత ్యనారాయణస్వామి వ్రతములు, శాంతి కళ్యాణమహోత్సవములు, అన్నప్రసాద విత రణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 28వ తేదీన ఆలయంవద్ద నుండి ఎర్రారం గ్రామంలో స్వయంభు బాలనర్సింహాస్వామి ఆలయం వరకు భక్తులందరితో పాదయాత్ర కార్యక్రమం కన్నుల పండువగానిర్వ హిస్తా మని తెలిపారు. ప్రతినిత ్యం జరిగే పవిత్ర దైవ కార ్యక్రమాలలో గ్రామ ప్రజలంతా పాల్గొని స్వామివారి, అ మ్మవారి దయ, అనుగ్రహం పొందాలని కోరారు. ఈ సమావేశంలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణ మాచారు ్యలు, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మతోపాటు ఉత్సవాలకమిటీల సభ్యు లు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత ప్రజలకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న మెగా వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్‌ఓ డా॥కె.మల్లికార్జున్‌రావు కోరారు. కుంట్లగూడెం గ్రామంలో దివీస్ యాజమాన్యం ప్రజలకు ఉచితంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని బుధవారం సర్పంచు మిర్యాల పారిజాత గోపాల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా డిఎంహెచ్‌ఓ ఆద్వర్యంలో వైద్యులు సుమన్ కల్యాన్, అశ్విన్‌ల వైద్యుల బృందం ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఇలాంటి మెగా వైద్య శిబిరాలు దోహదపడతాయన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దివీస్ గ్రామ ప్రజల సౌలభ్యం కోసం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, హెచ్ఇఓసత్యనారాయన, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.




## పెంచిన కూలీ రేట్లను అమలు చేయండి

*చౌటుప్పల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

పెంచిన కూలీ రేట్లు అందించే విధంగా జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఐఎంజి పాయింట్ వద్ద బుధవారం నివదిక సమ్మెను చేపట్టారు. గత రెండేళ్ల క్రితం కుదుర్చుకున్న ఒప్పందం మేరకు పెంచిన రేట్లను అమలు చేయడం లేదన్నారు. దీంతో హమాలీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచి నీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఓను విడుదల చేయాలని, జిఓ విడుదల అయ్యేంత వరకు తమ నిరవదిక సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్మికుల సమ్మెకు సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడత రామలింగం, రాములు, వెంకటేశంలు సంఘీభావం తెలుపగా, కార్యక్రమంలో ఐఎంజి పాయింట్ అధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, కస్తూరి శంకరయ్య, వెంకటయ్య, ఈశ్వర్, సైదులు, సంజీవ, అబ్బాస్, లింగస్వామి, ధనమ్మ,

# బిజెపి మతోన్మాద కుట్రలను గ్రామీణ ప్రజలకు వివరించాలి

### సిపియం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు

*రామన్నపేట, డిసెంబరు14 ప్రభాతవార్త*

మత ం పేరుతో మనుషుల్లో విషబీజాలు నాటుతున్న బి.జె.పి విధానాలను సైద్దాంతికంగా తిప్పికొడుతూ వారు చేపట్టే మతోన్మాద కుట్రలను గ్రామీణ స్దాయి ప్రజలకు వివరించాలని సి.పి.యం జాతీయ పొలిట్బుఉ్యరోసభ్యులు బి.వి రాఘవులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అమృతవనంలో నిర్వహించిన పార్టీ రెండు రోజుల శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగాన్ని ఆదిమ యుగానికి తీసుకెళ్ళే సంఘ్ పరివార్ కుట్రలను తిప్పి కొట్టాలని, ప్రభుత్వ యంత్రాంగాలను ఉపయోగించుకుని విద్యారంగంతో సహా అన్ని రంగాల్లోకి చొరబడి మతోన్మాద ఎత్తుగడను అవలంభిస్తున్నారని ఆరోపించారు. మతం అనేది పౌరుల వ్యక్తిగతం కాని మతాలను రాజకీయాలకు వాడుకుని హింసను ప్రేరేపించి లౌకిక, ప్రజాస్వామిక విలువల్ని ధ్వంసం చేయడం మతోన్మాదానికి నిదర్శనమని, బి.జె.పి ప్రస్తుతం ఇదే ఎజెండాను అమలు చేస్తుందన్నారు. విద్వేశాలు రెచ్చగొట్టేవారికి రక్షణ కల్పిస్తూ ప్రజలు, పేదలు, ఆదివాసీల కోసం పోరాడే వారిని చనిపోయేదాక జైళ్ళలో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం అంటే సర్వమతాలకు, సామరస్యాలకు ప్రతీక అని అలాంటి మహోన్నత సంస్కృతిని ధ్వంసం చేస్తే దేశ సార్వభౌమత్వానికి పునుప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం యేశారు. చరిత్రను వక్రీకరిస్తూ ఆర్.ఎస్.ఎస్ వ్యక్తిగత ఎజెండాను అన్నిరంగాలకు విస్తరింజేయాలనే వ్యూహాన్ని ప్రజలకు గమనించాలని, యూనివర్సిటీల్లో ప్రశ్నించే విద్యార్ధులపై దాడులు చేయడం జరుతున్న ప్రపంచ స్దితిగతులను అధ్యయనం చేస్తున్న విద్యార్దులు మతోన్మాద భావజాలన్ని తిప్పికొడుతున్నారని తెలిపారు. మతోన్మాద విధానాలపై సి.పి.యం కార్యకర్తలు ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.యం కేంద్ర కమిటీసభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాద, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేక అశోక్‌రెడ్డి, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ ఎం.పి.పి నాగటి ఉపెందర్, కూరెళ్ళ నర్సింహాచారి, గాదె నరెందర్, పిట్టల శ్రీనివాస్, కందుల హనుమంతు, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, మీర్‌ఖాజాలీ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలంగాణ ప్రభుత్వం

*చింతలపాలెం డిసెంబర్ 14 ప్రభాతవార్త*

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ టిఆర్ఎస్ ప్రభుత్వమని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధిర సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ అన్నపురెడ్డి పద్మావతి ఆధ్వర్యం

లో హరితహారం, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్ తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వ హయాంలో హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి



సైదిరెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ గ్రామంలో ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు సుమారు రూ.మూడున్నర కోట్లతో మంజూరైన దొండపాడు బైపాస్‌రోడ్డు, అదేవిధంగా రూ.30లక్షలతో మంజూరైన వడ్డెర వాగు బ్రిడ్జి పనులు పూర్తయినట్లు తెలుపుతూ అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామాల అభివృదే ్ధ ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పొల్నేడి శ్రీనివాసరావు, నక్కగూడెం ఎంపిటిసి సైదిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మతీన్, వెంకటరంగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు ఎందుకు కేటాయించడం లేదు

*చింతలపాలెం డిసెంబర్ 14 ప్రభాతవార్త*

ప్రభుత ్వం ఉత్తర్వులతో కూడిన ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాల

ను ఎందుకు కేటాయించడం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి ప్రశ్నించారు. బుధవారం మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఇండ్ల స్థలాల పంపిణీకి సంబంధించి తహసిల్దార్ సచిన్ చందర్‌తివారికి వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 04వ సంవత్సరంలో



చింతలపాలెం గ్రామంలోని సర్వేనెం.276లో 6 ఎకరాల స్థలంలో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. వాటికి సంబంధించి ఉత్తర్వులతో కూడిన ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. కానీ ఎవరి ప్లాట్ ఎక్కడుందో రెవిన్యూ అధికారులు ఇన్ని సంవత్సరాలు గడిచినా స్థలాలను కేటాయించలేదు. పట్టాలు ఉన్నప్పటికీ స్థలాన్ని కేటాయించకపోవడంతో లబ్ధిదారులు లబ్ధి పొందలేకపోయారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి తక్షణమే ఇండ్ల స్థలాల పట్టాలు ఉన్నవారికి స్థలాలు చూయించి నిరుపేదలైన లబ్దిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరా ్యల రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తోకల సైదులు, షేక్ జియాలుద్దీన్, లబ్దిదారులు ఇమాంబి, మదార్‌సాబ్, సై దా, సోందుబి తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదాం

*హుజూర్‌నగర్ డిసెంబర్ 14 ప్రభాతవార్త*

అమర వీరుల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నా రు. బుధవారం హుజూర్‌నగర్ మండలం సీతారాంపురం గ్రామంలో జరిగిన దివంగత సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ రామిశెట్టి కోటయ్య సంతాప సభలో ఆయన మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రజల పక్షా న నిలిచి పోరాడేది ఎర్రజెండానేనని, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని పేదవాడి కొరకు పుట్టిందే ఎర్రజెండా అని, ఎన్ని రాజకీయ తుఫాన్‌లు ఎదురైనా ఎదురొడ్డి నిలిచేది ఎర్రజెండా బిడ్డలేనని వారు అన్నారు. బేతవోలు దొర ఆగడాలకు వ్యతిరేకంగా దొర గడిపై జరిగిన దాడిలో ఆనాడు జరిగిన భూపోరాటంలో కోటయ ్య ప్రధాన పాత్ర



పోషించాడన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటయోధులకు కుడి భుజంగా ఈ ప్రాంతం లో అనేక మంది యువ కమ్యూనిస్టులను తయారు చేశాడన్నారు. ఆనాడు జరిగిన పోరాటం కేవలం నిజాం నవాబు మీద మాత్రమే కాదని వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, బానిసత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్ట్ ల త్యాగాలు ఎవరు విస్మరించలేనివని వారన్నారు. ఈ సంతాప సభకు సిపిఐ సీనియర్ నాయకులు కడియాల అప ్పయ్య అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ ్ట కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ న్యూడె మోక్రసీ డి విజన్ కార్యదర్శి పోటు లక్ష ్మయ్య, హుజూర్‌నగర్ టౌన్ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, హుజూర్‌నగర్ జడ్ పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి

మర్రిగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని యరుగండ్లపల్లి, అజిలాపురం, తమ్మడపల్లి గ్రామాల్లో బుధవారం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బాలల హక్కుల సంరక్షణ కమిటీ సమావేశాలను వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మడపల్లి సర్పంచ్ మాధవి మాట్లాడుతూ బాలల హక్కులకు భంగం కలిగించవద్దని, నేటి బాలలే రేపటి పౌరులన్నారు. బాలల సంరక్షణకు సంబంధించిన గోడప్రతులు, కరదీపికను ఆవిష్కరించారు. బాలల హక్కులు కాపాడాలని, బాల్య వివాహాలు జరగకుండా చూడాలని పలు అంశాలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆడపిల్లలు కలిగిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యశోద, అంజలి, గ్రామ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిరాశ్రయ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మర్రిగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మండల కేంద్రంలో నిరుపేద, నిరాశ్రయ, ఆసరా లేని వృద్ధులకు బుధవారం యూత్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా చలికాలంలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి అండగా ఉండేలా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు పగడాల రఘు మాట్లాడుతూ మండల కేంద్రంలో చాలా మంది నిరాశ్రయ, నిరుపేద వృద్ధులు చలికి తట్టుకోలేకపోతున్నారని, వారి ఇబ్బందులను చూసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా యువత అంతా స్వామివివేకానంద స్ఫూర్తి, సేవాభావంతో సహకరించడం సంతోష కరమన్నారు. మున్ముందు గ్రామ యువత సేవాభావంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నీలం శంకర్, జావేద్, వినోద్, నూకల శంకర్, సిలివేరు శేఖర్, పగడాల శ్రీశైలం, పగడాల అంజి, అశోక్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఓ

కట్టంగూర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త



జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామచంద్రయ్య బుధవారం మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమిక పాఠశాల కురుమర్తి, గార్లబాయిగూడెం, చెర్వుఅన్నారం పాఠశాలలను మండల విద్యాధికారి ఎం.నాగయ్యతో కలిసి పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో క్షేత్రస్థాయిలో ప్రాథమిక విద్యార్థులకు తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించేలా విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మొత్తం విద్యార్థుల్లో 40శాతం మంది విద్యార్థులు వెనుకబడి ఉన్నారని, వారిని మంచి నైపుణ్యవంతులైన విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గణితంలో కూడికలు, తీసివేతలు, బాగహారాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి.రమణారావు, నారాయణ, సైదులు, సిఆర్‌పి పోలగోని రవికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కే ఆఫీస్‌పై పోలీసుల దాడి అప్రజాస్వామికం

శాలిగౌరారం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు ఆఫీస్‌లో సైబర్ క్రైమ్ పోలీసులు దాడికి నిరసనగా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద ్కర్ చౌరస్తా వద్ద సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతోనే పోలీసులతో మూకుమ్మడిగా దాడి చేయించి కంప్యూటర్లను ధ ్వంసం చేసి, మహిళా ఉద్యోగులపై అనుచితంగా వ్యవహరిస్తూ సీజ్ చేసిన పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపారి మల్లయ్య, భూపతి అంజయ్య, అన్నెబోయిన సుధాకర్, బోడ విజయ్, బండమీది రమేష్, పెరుమాండ్ల నరేష్, లొడంగి మహేష్, పాకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

నాంపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానంతో పేద, మధ్యతరగతి వర్గాలకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. కాషాయీకరణ, కార్పోరేటీకరణను అనుకూలంగా చట్టం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా చట్టాన్ని తీసుకువస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫీజు బకాయిలు దాదాపు రూ. 5 వేల కోట్లు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి హరిప్రసాద్, అభిలాష్, సాగర్, నదీమ్, శివ, రాజు, లింగస్వామి, శివాని, పూజ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ సవరణ చేయాలి

నాంపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



గ్రామాల్లో ఓటర్ల జాబితా సవరణను పూర్తి స్థాయిలో సర్వే చేసి ఆధార్ లింకుకు అనుసంధానం చేయాలని తహసీల్దార్ ఎల్‌బి శాస్త్రి సూచించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోల సమావేశంను ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇంటింటి సర్వే చేసి ప్రతి వ్యక్తికి ఒకే చోట ఒకే ఓటు కలిగి ఉండేలా చర్యలు చేపట్టడం కొరకు సర్వే చేసు_్నామని తెలిపారు. ఒక వ్యక్తికి రెండు చోట్ల గతంలో ఓటు కలిగి ఉంటే ప్రస్తుతం ఓటును ఒకే చోటుకు మార్చుకునే విధంగా చర్యలు జరుగుతున్నాయని, దీంతో ఆధార్ లింకు కూడా చేస్తామని తెలిపారు. బిఎల్‌వోలు ఐదు రోజుల్లో తమ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి రిపోర్టును అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డిటి సురేందర్‌రెడ్డి, ఆర్‌ఐ దయాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బిఎల్‌వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేను కలిసిన ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఏఐసీసీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లిఖార్జున ఖర్గేను బుధవారం భువనగిరి ఎంపి, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢిల్లీలో కలిసి అభినందనలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్లిన ఆయన గతంలో పార్టీ తనకు ఇచ్చిన షోకాజ్ నోటీసుకు స్పందించిన ఆయన అరగంటకు పైగా మల్లిఖార్జున ఖర్గే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. తెలంగాణ రాజకీయ పరిస్థితులు, నేతల రాజీనామా అంశాన్ని ఖర్గేకు వివరించారు. ఇటీవల ప్రకటించిన పిసిసి కమిటీలో తన పేరు లేకపోవడంపై చర్చించినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఆయనతో కలిపిస్తామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తనకు హామీ ఇచ్చినట్లు వెంకటరెడ్డి పేర్కొన్నారు. తన తమ్ముడు రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారినా తాను పార్టీ మారకుండా పార్టీ కోసం పనిచేస్తున్న విషయాన్ని అధ్యక్షునికి తెలిపారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నాంపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



టిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొనగంటి వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యాలయంపై దాడి చేయడంను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం తన ఇష్టారాజ్యంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దాడి చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదెపాక వేలాద్రి, నాంపల్లి సంజీవ, కొమ్ము భిక్షం, దామెర యాదయ్య, గడ్డం శ్రీను, లాల్‌నాయక్, అంజి, గంగూలీ, మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శం బిఆర్‌ఎస్ పార్టీ

: ఏడుకొండలు

కట్టంగూర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

తెలంగాణ సిఎం కెసిఆర్ నేతృత్వంలో ఏర్పాటుకానున్న బిఆర్‌ఎస్ పార్టీ దేశానికి ఆదర్శం కానుందని బిఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలో బిఆర్‌ఎస్ కార్యాలయాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని,దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కేసిఆర్‌కి దక్కిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతు బీమా రైతుబంధు వంటి పథకాలను పెట్టి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. కెసిఆర్ నేతృత్వంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలన సృష్టించడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మట్టి కరవడం ఖాయమన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు బొల్లెద్దు యాదయ్య, శ్రీపాద రామకృష్ణ,గోగు బాలసైదులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

***భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :***

బస్వపురం రిజర్వాయర్‌లో ముంపుకు గురవుతున్న భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. భూనిర్వాసితులు బస్వాపురం రిజర్వాయర్ వద్ద చేపడుతున్న దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. బిఎన్ తిమ్మాపురంలో 1800 ఎకరాల భూమి ఉండగా 800 మందికి డబ్బులు చెల్లించారని, రెండు ప్యాకేజిల్లో 1056 ఇండ్లకు గాను 600 ఇండ్లకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి చేశారని 400 మందికి ఇచ్చారని 80 కోట్లు విడుదల చేయాల్సి ఉండగా 50 కోట్లు మాత్రమే విడుదల చేశారని అన్నారు. వెంటనే భూనిర్వాసితులకు న్యాయం చేయాలని లేనియడల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్, గ్రామ సర్పంచ్ పిన్నం లత రాజు, మండల అధ్యక్షులు కోట పెద్దస్వామి, జిల్లా నాయకులు నాజెం కృష్ణ గౌడ్, నుచ్చు నాగయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి



జిన్న మల్లేశం, కాంగ్రెస్ నాయకులు చుక్క స్వామి, వల్లందాస్ ఆదినారాయణ, బీసుకుంట్ల సత్యనారాయణ, అవేజ్ చిస్తీ, ఎడ్ల శ్రీనివాస్, రావుల నందు తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ లాల్ షా వలి బాబా పంక ఊరేగింపు

***భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :***

వారం రోజులపాటు నిర్వహించే ఉర్సు ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని అజ్రత్ లాల్ షా వలి బాబ పంక ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పట్టణంలోని సమ్మద్ చౌరస్తా వద్ద ఉన్న ధర్గా అజ్రత్ లాల్‌షా వలి బాబా పంక ఊరేగింపు దర్గా ముతవలి ఎండి.ఇంతియాజ్ ఆద్వర్యంలో నిర్వహించారు. అనంతరం ధర్గాపై పూలచెద్దర్ సమర్పించి ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా ముతవలి, వక్ఫ్ ప్రొడక్షన్ అఫీషియల్ మెంబర్ ఎండి.ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగే ఈసారి కూడా అజ్రత్ లాల్‌షా వలి ఉర్సు ఉత్సవాలను భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ధర్గా వద్ద పూలచెద్దర్ సమర్పించి ఫాతేహాల్ ఇవ్వడం జరిగింది.



ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ఇస్తియాక్ అహ్మద్, దర్గా కమిటి సభ్యులు ఎండి.రాషెద్, ఉస్మాన్, అదిల్, షకీల్, జయిద్, సోహెబ్, కామ్రాన్ హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

***గుండాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త :***

సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో బీర్ల ఫౌండేషన్ ముందుకు పోతుండడం అభినందనీయం అని పిసిసి సభ్యులు అండెం సంజీవరెడ్డి కొనియాడారు. బుధవారం ఆయన మండలంలోని అంబాల గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య సారద్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫ్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. గత కొంతకాలంగా నియోజకవర్గంలో ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 120 గ్రామాలకు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో పాటు కరోనా కష్టకాలంలో అనేకమంది నిరుపేదలను అక్కునచేర్చుకోవడానికి బీర్ల అయిలయ్య స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. రాజకీయాల తారతామ్యంలేకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరాభిమాలును చురగొంటుండడం అభినందనీయమని కొనియడారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య మాట్లాడుతూ నిలువ నీడలేని నిరుపేదలను అక్కున చేర్చుకోవడనికి బీర్ల ఫౌండేషన్ సారద్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీల తారతామ్యం లేకుండా ఫౌండేషన్ సేవలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి కోలుకొండ యాదగిరి,



మాజి ఎంపిపిలు ద్యాప కృష్ణారెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, పీఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, ఫౌండేషన్ వైస్ చైర్మన్ ఈరసరపు యాదగిరి గౌడ్, నాయకులు కుమ్మరికుంట్ల రాజరత్నం, డెన్నీస్‌రెడ్డి, ఏలూరి రాంరెడ్డి, కొర్న నరేష్, సూదగాని రాంచంద్రయ్య, కెమిడి రవికుమార్, నారాయణ, బిక్షం, రాపోలు అశోక్, చంద్రగిరి రాజు, గూడ మదుసూదన్, మజ్జిగ బాష, గూడ మదు, చింత శ్రీహరి, బిక్షం, చైతన్య, గణేష్, కరుణాకర్, ఐలయ్య, మల్లేష్, రవి, అశోక్, సోమయ్య, ఎల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యాలు చేస్తే ప్రజాస్వామ్యబద్ధంగా ఎండగడతాం

***గుండాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త :***

దాడులు, దౌర్జన్యాలను సృష్టిస్తే ప్రజాస్వామ్య బద్దంగా ప్రజాక్షేత్రంలో ఎండగడతామని పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం ఆయన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వార్‌రూమ్‌పై దాడి చేసి సోషల్ మీడియా ఇంచార్జ్ సునీల్‌ను అదుపులోకి తీసుకోవడం హేయమైన చర్చగా ఖండించారు. ప్రజాస్వామ్యానికి విరుద్దంగా వ్యవహరిస్తూ చట్టాన్ని పూర్తిగా చేతుల్లోకి తీసుకుని టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులతో నాటకాలు ఆడిస్తున్నారని ఆయన ఆరోపించారు. పిసిసి సభ్యులు అండెం సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొనలేక కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా విభాగంపై ప్రభుత్వం దాడి చేయడం హేయమైన చర్యగా ఖండించారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వం అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి కోలుకొండ యాదగిరి, మాజి ఎంపిపిలు ద్యాప కృష్ణారెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈరసరపు యాదగిరి గౌడ్,



పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, యుత్ కాం గ్రెస్ అధ్యక్షులు పొన్నగాని నారాయణ, నాయకులు సుదగాని రాంచంద్రయ్య, కొర్న నరేష్, పాడిశెట్టి వెంకన్న, రవికుమార్, కుమ్మరికుంట్ల రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

# నమాత్‌పల్లి లక్ష్మినర్సింహస్వామి గుడిలో చోరి

***భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :***



యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో స్వయంబూ సుదర్శన లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హుండీలోని నగదును చోరీ చేసినట్లు ఆలయ కమిటి చైర్మన్ అతికం లక్ష్మినారాయణ గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో చోరి వివరాలను నమాత్‌పల్లి గ్రామ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఓటి బృందంతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతికం లక్ష్మినారాయణ గౌడ్ మాట్లాడుతూ ఆలయంలో రేకుల గదిలోని చెక్క గల్లపెట్టెను పగులగొట్టి డబ్బును ఎత్తుకు వెల్లి ఆబరణాలు చిందరవందరగా పడవేశారు.

# విద్యార్థులకు కళ్లద్దాల పంపిణి

***భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :***



రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంటర్ ఆద్వర్యంలో భువనగిరి పరిధిలోని రాయగిరి ఉన్నత పాఠశాల విద్యార్థులు 16 మందికి ఉచిత కళ్లద్దాల పంపిణి బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు సద్ది వెంకట్‌రెడ్డి, సుమంత్ కంటి ఆస్పత్రి వైద్యులు సుమంత్‌రెడ్డి, ఉపెందర్‌స్వామి, ప్రదానోపాద్యాయులు పోరెడ్డి రంగయ్య, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రాలు పరిశీలించిన జిల్లా అధికారి

***బీబీనగర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :***

మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలు, పాలిహౌజ్, పూలతోటలను, ఆయిల్ ఫామ్‌లను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి సందర్శించారు. సత్యనారాయణ పాలిహౌజ్‌తో పాటు పూలతోటలను వర్షపు నీల్వ చేసే ఫామ్‌పాండ్‌ను పరిశీలించారు. అన్నంపట్లలోని పద్మకు చెందిన ఆయిల్‌ఫామ్‌ను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని పిఏసిఎస్‌ను సందర్శించారు. ఎరువులు, పురుగుల మందులు రైతులకు అమ్మె విదానాన్ని పరిశీలించారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ దీప్తి, ఏఈఓ ఉమామహేశ్వరి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, పిఏసిఎస్ సీఈఓ శివకుమార్ తదితరులు ఉన్నారు.



# బీర్ల ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆర్థిక సహాయం

***గుండాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త :***



అంబాల గ్రామంలో ఇటీవల చనిపోయిన అంబాల రాజు కుటుంబానికి రూ.5 వేలను బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య ఆద్వర్యంలో వైస్ చైర్మన్ ఈరసరపు యాదగిరిగౌడ్ సహకారంతో అందజేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు మజ్జిగ బాష, లోడె మదు, చింత శ్రీహరి, బిక్షం, చైతన్య, గణేష్, కరుణాకర్, ఐలయ్య, మల్లేష్, సోమయ్య, ఎల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మాంసం విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలు

### మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య

*దేవరకొండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



బంధనలకు విరుద్ధంగా అనారోగ్యకరమైన జంతువులను తీసుకువచ్చి నాణ్యత లేని మాంసం ప్రజలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద మాంసం దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అశుభ్ర వాతావరణంలో జంతువులను కొయ్యడమే కాకుండా వేర్వేరు ప్రాంతాల నుంచి చనిపోయిన, అనారోగ్యకరమైన జంతువులను తీసుకువచ్చి మార్కెట్లో అడ్డగోలుగా ప్రజలకు మాంసం అమ్మకాలు జరపవద్దని , ఆరోగ్యకరమైన జంతువుల మాంసం మాత్రమే అమ్మాలని మాంసం దుకాణదారులను ఆదేశించారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు తీసివేయాలని దీంతో పాదాచారులకు నడవడానికి ఇబ్బందిగా ఉంటుందని తక్షణమే తోపుడు బండ్లను తొలగించాలని కమిషనర్ వెచ్చరించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు అందించడం అభినందనీయం

*తుంగతుర్తి, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



పదవ తరగతి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందజేయడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెలుగు పెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆ గ్రామానికి చెందిన ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు తన తండ్రి గుడిపాటి పకీరు 4వ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 3000 రూపాయల విలువ కలిగిన ఆంగ్లము- తెలుగు డిక్షనరీ పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు ఇట్టి పుస్తకాలను సద్వినియోగం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. పాఠశాల ఉపాధ్యాయులు రత్నాకర్ రావు, జాన్ అర్జున్, సునీత, పరమేశ ,రమేష్, సైదులు, అంజయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోస్టల్ ప్రమాద బీమా

*తుంగతుర్తి, డిసెంబర్ 14, ప్రభాతవార్త*

పోస్టల్ ప్రమాద బీమా చేస్తే జీవితానికి ఒక భరోసా ఉంటుందని ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో బుధవారం ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోస్టల్ ప్రమాద బీమా పాలసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుడు తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులకు పోస్టల్ ప్రమాద బీమా పాలసీని అందించడం జరిగిందన్నారు. దీనితో సభ్యులందరికీ జీవితానికి బరోసా కల్పించిన వాణి శ్రీకాంత్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పోతరాజు సురేష్ కొండ వెంకన్న నాగరాజ్ ప్రసన్న మరియు సాగర్ సింహాద్రి రమేష్ సతీష్ పాల్గొన్నారు.




# మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

*పెన్‌పహాడ్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*




మండలంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మిపాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పి ఆలోచన మానుకోవాలని అన్నారు. గత 15 సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచకుండా కనీస మౌలిక వసతులు కల్పించకుండా కార్మికుల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని గతంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 3000 వేతనం ఇస్తానని హామీ ఇచ్చారని సంవత్సరం గడుస్తున్నా నేటికీ జీవో తీసుకురాపోగా కనీసం వారికి ఇస్తున్నటువంటి రూ. 1000 నెల ఇవ్వకపోగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జలు పెంచకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వ స్పందించి వారికి కనీస వేతనం రూ.5000 ఇవ్వాలని గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని అక్రమ తొలగింపు ఆపాలని వంట షెడ్లు, గ్యాస్ ఏర్పాటు చేయాలని కాటన్ బట్టలు యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసు కోవాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు కార్యదర్శి ఎస్కే అమ్మని,అందే వెంకటమ్మ, చెరుకు ధనలక్ష్మి, బుజ్జమ్మ, యాదమ్మ ,మానస, శ్రావణి, సాయమ్మ, సునీత, దుర్గమ్మ, సరస్వతి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో 4 గొర్రెల మృతి

*దేవరకొండ,డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

విద్యుత్ షాక్‌తో 4 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని ఎల్లారెడ్డి బావి గ్రామంలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గొర్రెల కాపరి మావిళ్ళ ముత్తయ్య గ్రామం సమీపంలో గొర్రెలను మేత కోసం సోమవారం పొలానికి తీసుకువెళ్లారు. తిరిగి సాయంత్రం తమ గ్రామానికి వస్తుండగా, గ్రామంలో రోడ్డు పక్కకే వీధిలైట్ల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ బుడ్డి ఎర్త్ వైరు తగిలి షార్ట్ సర్క్యూట్‌తో 4 గొర్రెలు మృత్యువాత పడ్డాయి, మృతి చెందిన గొర్రెల విలువ 50 వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. తమ జీవనాధారంమైన గొర్రెలను కోల్పోవడంతో రైతు కుటుంబీకులు ఆవేదనకు లోనవుతున్నారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని బాధితులు కోరుతున్నారు. లైన్ మెన్ సంకు మోహన్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని లైన్ మెన్ అన్నట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తోనే షార్ట్ సర్క్యూట్ జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు, ఆ ప్రాంతంలో ఆటలాడుకునే చిన్న పిల్లలు, ప్రజలు నిత్యం తిరుగుతుండడంతో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## బావిలో మునిగి వ్యక్తి మృతి

*నూతనకల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



బావిలో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎడవెల్లి ఆవాస గ్రామమైన గుండ్ల సింగారంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎడవెల్లి గ్రామానికి చెందిన బయ్య దేవయ్య (47) గుండ్ల సింగారం గ్రామానికి చెందిన కట్ట మల్లారెడ్డి దగ్గర పాలేరుగా పనిచేస్తున్నాడు. మధ్యాహ్న సమయంలో బావిలో మోటార్ పైపులను సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందినట్లు వారు తెలిపారు. బావి ఎక్కువలోతు కలిగి ఉండి నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మృతదేహం లభించలేదు. పోలీసులు గాలింపు చర్యలు చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. గజ ఈతగాళ్ల మృతదేహం కోసం ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో సీసీ కెమెరాల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతునికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని భార్య గత కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందగా ఇప్పుడు కుటుంబ పెద్ద దేవయ్య మరణించడంతో కుటుంబ సభ్యుల అరోదనలు ప్రజలను కంటతడి పెట్టించాయి.

## రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది

*నూతనకల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కొనుగోలు కార్యాలయంపై వందల మంది పోలీసులు దాడి చేసిన విషయాన్ని తెలుసుకొని అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం పట్ల నిరసనగా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ సూచన మేరకు మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, తుంగతుర్తి విద్యాసాగర్ రావు, బాణాల మల్లారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, మొగుళ్ళ వెంకన్న, సామ ఉపేందర్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి, జటంగి గణేష్ యాదవ్, కేశవాచారి, మేడిపల్లి అశోక్, పసుల అశోక్ యాదవ్ ముత్యం ప్రసాద్, గంగయ్య, కిరణ్, బంటు, బద్రి, హిమతేజ్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల పెరిగిన రేట్ల జీవోను తక్షణమే విడుదల చేయాలి

*తుంగతుర్తి , డిసెంబర్ 14, ప్రభాతవార్త*

సివిల్ సప్లై హమాలీల పెరిగిన రేట్ల జీవోను తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొంకూరు శ్యామసుందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సివిల్ సప్లై హమాలియూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచిన రేట్ల జీవోలను విడుదల చేసి తక్షణమే అమలుపరచి సివిల్ సప్లై కార్మికులను ఆదుకోవాలని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలు ఈ దృష్టిలో పెట్టుకొని తక్షణమే కార్మిక లోకానికి ఆదుకోవాలని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ గుగులోతు రాజారాం ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి సివిల్ సప్లై హమీ నాయకులు మాల్లేపక లక్ష్మయ్య ఎర్ర రమేష్ మల్లె పాక ఎల్లయ్య బొంకూరి ఎల్లయ్య వెంకన్న ఇరుగు వెంకటయ్య పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అధికారుల తీరుపై గృహ యజమానుల తీవ్ర నిరసన

**మోత్కూర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

మోతూ ్కర్ పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న గృహ, వాణిజ్య సముదాయంల జయమానులు రోడ్డు వెడల్పుకు మున్సిపల్ అధికారులకు ప్రవర్తించిన తీరుపై బుధవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సుమారుగా 117 మంది గృహ యజమానులు యుటిఎఫ్ భవన్‌లో సమావేశమై మూడు రోజుల వ్యవధిలో యజమానుల అభిప్రాయాలు తెలుసుకోకుండా రోడ్డుకు ఇరువైపులా వంద ఫీట్లు వెనకకు జరగాలని మున్సిపల్ అధికారులు ఇచ్చిన నోటీసులను తీవ్రంగా వ్యతిరేకించారు. రోడ్డు వెడల్పుకు డ్రైనేజి, డివైడర్ స్థలాన్ని కలుపుకుని 80 పీట్లు మాత్రమే విస్తరణ చేపట్టాలని, అదేవిధంగా పూర్తిగా, పాక్షికంగా ఇండ్లు కోల్పోయిన యజమానులకు టిపిఓ లెక్కల ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానంగా మోత్కూర్ పాతబస్టాండ్ ప్రాంతంలో నివసిస్తున్న పేదవారైన వారికి రోడ్డు వెడల్పులో తీవ్ర నష్టం జరుగుతుందని వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో అవిశెట్టి అవిలిమల్లు, తీపిరెడ్డి సోమిరెడ్డి, రాజవీరయ్య, లక్ష్మినర్స య్య,



బి.విశ్వనాధం, మహ్మద్‌అలీ, మరాటి అంజయ్య, వినోద్‌రెడ్డి, జనార్దన్, సుబ్రమణ్యం శర్మ, ఎం.సోమయ్య, వారాల యాదగిరి, బుక్క శేఖర్, ఏ.జహంగీర్, కె.నరేందర్, ఏ.ముత్యాలు, ఏ.శ్రీనివాస్, లింగయ్య, డి.అంజయ్య, ఎల్ల బారతమ్మ, రమేష్, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్టు

**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



టిపిసిసి పిలుపుమేరకు గాంధిభవన్‌లో జరిగే నిరసన కార్యక్రమానికి బయలుదేరని కాంగ్రెస్ నాయకులను స్థానిక ఎస్సై జి.మదు బుధవారం అరెస్టు చేశారు. గాంధిభవన్ వెల్లకుండా తమను పోలీస్ స్టేషన్‌లో అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, నాయకులు ముద్దసాని సిద్ధులు, కట్టకోల హనుమంతు గౌడ్, ఎలగందుల శ్రీనివాస్, కిరణ్, మహేష్ ఉన్నారు.

## మాదిగలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



మనువాదం, హిందూవాదం పేరుతో దేశంలో బిజెపి మాదిగలను మోసం చేస్తుందని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర అద్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదించడంలో బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా ఆందోళనలు చేపట్టి వర్గీకరణ సాధించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు కొల్లూరి వెంకటేశ్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అద్యక్షులు కూరెళ్ల రమేష్ ఉన్నారు. నాయకులు కాసగల్ల రమేష్, బైరపాక నాగరాజు, కొంపల్లి వెంకట్, రాములు, కదిరె నవీన్ తదితరులు ఉన్నారు.

## లబ్దిదారులను గ్రామసభలోనే ఎంపిక చేయాలి

**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

స్వంత స్థలాలు ఉండి ఇండ్ల నిర్మాణానికి అర్హులను గ్రామ సభలోనే ఎంపిక చేయాలని మండల సిపిఐ కార్యదర్శి జెల్ది రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారుల పర్యవేక్షణలో స్వంత స్థలాలు ఉన్న అర్హులైన వారిని గ్రామసభలో ఎంపిక చేసి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే, మంత్రుల వరకు ఆమోదం కోసం వెళితే రాజకీయాలు నడుస్తాయని అర్హులకు నష్టం జరుగుతుందన్నారు.

## ప్రతీ కార్యకర్తలు అండగా ఉంటాం

**బొమ్మలరామారం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



టిఆర్ఎస్ పార్టీలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బెజ్జంకి మల్లారెడ్డి చనిపోవడంతో టిఆర్ఎస్ పార్టీ తరపున రూ.2 లక్షల చెక్కును వారి బార్యకు అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపిపి గొడుగు శోభ చంద్రమౌళి, మచ్చ శ్రీనివాస్‌గౌడ్, బండి మహేష్ గౌడ్, బేతాల కుమార్, నరేందర్, మహేష్, మైలారం జంగయ్య, బోనంకూర మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శారాజిపేటలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపణి

**ఆలేరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



మండలంలోని శారాజిపేట గ్రామంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. శారాజిపేటకు చెందిన స్థిరమైన కళమ్మ, పెండ్యాల సుమతి, దూడల ఊర్మిల, చెరుకూరి ఊర్మిలలకు సర్పంచ్ తండ పద్మ పర్వతాలు చేతులమీదుగా కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంతి మహేందర్, ఎంపిటిసి బత్తుల నరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు దూడల శ్రీధర్, ఐల శారధ, సిద్దులు, టిఆర్ఎస్ మండల జనరల్ సెక్రెటరీ రచ్చ రాంనర్స య్య, గ్రామశాఖ అధ్యక్షులు బండ మహేందర్, సముద్రాల కుమార్, దూడల శ్రీనివాస్, మచ్చ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హిమాచల్ ముఖ్యమంత్రిని కలిసిన చామల కిరణ్‌రెడ్డి

**ఆలేరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

హిమాచల్ ముఖ్యమంత్రి సుక్వీందర్‌సింగ్‌ను టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మరియు సిమ్లా నియోజకవర్గం ఎమ్మెల్యే అనిరుడ్ సింగ్‌లు కలిశారు. రానున్న ప్రభుత్వంలో యూత్ కాంగ్రెస్ నుండి వచ్చిన ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలని కోరారు.



## మండల సర్వసభ్య సమావేశం

**మోటకొండూర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి పైళ్ళ ఇంధిరా సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా మండలంలోని విద్యుత్ సమస్యలు మరియు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పల్ల వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ వీరస్వామి, మండలంలోని వివిద గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

**మోటకొండూర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర దేవాలయంలో అయ్యప్పస్వామి సన్నిదానంలో సూదగాని ఫౌండేషన్ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములకు అన్నసంతర్పన చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు రఘునాధరాజు, బుగ్గ శ్రీశైలం, వెంకటమల్లేశ్ యాదవ్, అనంతుల నవీన్‌రెడ్డి, జీవిలికపల్లి వెంకటేశ్, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, మానెగల్ల విక్రం, గడ్డం రమేష్, కొరటికంటి వినోద్‌కుమార్‌గౌడ్, గడ్డం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొత్నాక్ ప్రమోద్‌కుమార్‌కు సన్మానం

**మోటకొండూర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను భువనగిరిలోని అతిథిగృహంలో మాజి సర్పంచ్ బుగ్గ శ్రీశైలం ఆద్వర్యంలో బుధవారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, సోషల్‌మీడియా కన్వీనర్ గౌతంరాజు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్దం



**మోత్కూర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా ఆఫీస్‌పై పోలీసులతో అప్రజాస్వామికంగా దాడి చేయించి కార్యాలయం సీజ్ చేసినందుకు నిరసనగా మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను బుధవారం దగ్దం చేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రాంచంద్రుగౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ మాదాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు వారి సోషల్‌మీడియా కార్యాలయంపై రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ దాడికి తీవ్ర నిరసన వ్యక ్తం చేశారు. ఈ కార్యక్రమంలో మలిపెద్ది మల్లారెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం లక్ష్మయ్య, పురుగుల నర్సింహ, బద్దం నాగార్జునరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న, ఎండి.సమీర్, అన్నెపు నర్సింహ, వంగరి రాములు, మహేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సకవేటర్ల ప్రాధాన్యత పెరిగింది: మున్సిపల్ చైర్మన్ భార్గవ్



*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

భూమి చదునుతో పాటు వ్యవసాయరంగంలో చెర్వులు, కాల ్వలు, బ్రిడ్జిలు , ఇతర నిర్మాణ పనులో ్ల ఎక ్సకవేటర్ల ప్రాధాన్యత పెరిగిందని మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్మన్ తిరునగరు భార గ్వ్ అన్నారు. బుధవారం పట్ట ణంలోని రామచంద్రగూడెంలో నూతనంగా ఏరా ్పటు చేసిన సాని ఎక్స కవేటర్‌షారూమ్‌ను అయన ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ వ్యవసాయ పారిశ్రామపరంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడలో షోరూం ప్రారంభిచండం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సానీ రీజనల్ మేనేజర్ చేతన్‌కుమార్, మధుర ఇంజనీరింగ్ కంపెనీ ఎండి కాట్రగడ్డ మధుసూధన్, సేల్స్ మేనేజర్ శేషగిరిరావు, శంకర్‌రెడ్డి్డ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పోషణ లోపం నివారించాలి

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత



*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 14 ప్రభాతవార్త*

అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదయ్యే చిన్నారుల్లో పోషణ లోపం నివారించాలని మిర్యాలగూడ అర ్బన్ సిడిపిఓ మమత అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో అమె మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో 0 నుండి 5 సంవత్సరాల లోపు గల పిల్లలు వయస్సు అధారంగా ఎతు బరువు నమోదు వివరాలు పరిశీలించారు. విద్యార్థుల్లో ఫోషణ స్థాయిలను గుర్తి ంచి మెరుగుపరచడానికి తీసుకోవాల్సి జాగ్రత్తలు, న్యూట్రిషన్‌పుడ్ గురించి వివరించారు. ఎస్‌ఎస్‌ఎప్పి ప్రోగ్రాం ద్వారా తీవ్ర పోషణలోపం ఉన్న వారికి బాలామృతం ప్లస్ అందించాలన్నారు. కేంద్రం పరిధిలో అందించే ప్రోత్సాహకాలను టీచర్లు లబ్దిదారులకు అందించాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి మాట్లాడుతూ పిల్లల అరోగ్య సమస్యలను గుర్తి ంచి తీసుకోవాలి ్సన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజరు ్ల రేవతి, పద్మ, రాధిక, మాధవి, నజీమాబేగం, డాక్టర్లు ప్రత్యూష, లక్ష్మిప్రసన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలకు, బెదిరింపులకు భయపడదు

### -మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ లక్ష్మారెడ్డి(బిఎల్అర్)

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్‌ను బుధవారం మిర్యాలగూడ మున్సి పల్ కాంగ్రెస్‌ఫ్లో ్ల ర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అత్మీయ సన్మానం చేశారు. అనంతరం శంకర్‌నాయక్ మాటా ్లడుతూ కాంగ్రెస్‌కు ప్రజాదరణ ఉందని, నాయకులు, కార్యకర ్తలు ఐక్యతతో అధికారం సాధించాలని పిలుపునిచా ్చరు. ఫ్లో ్ల ర్‌లీడర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలకు బెదిరింపులకు భయపడకుండా పార్టీ ్టని ముందుకు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని, స్థానిక సమస్యలపై పోరాడాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రాబోయే ఎన్నికల్లో గెలిచి మి ర్యాలగూడ ప్రాంతాన్ని అ భి



వృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ్ట నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

### ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

### -అన్నదానం చేసిన పోలీసులు



*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 14 ప్రభాతవార్త*

పట ్టణంలోని అయ్యప్పస్వామి అలయంలో ఎన్‌బిఅర్ ఫౌండేషన్ అధ్వర్యంలో మాలదారులకు ఏర్పాటు చేసిన మహాఅన్నప్రసాద వితరణ 45వ రోజుకు చేరింది. బుధవారం మిర్యాలగూడ ఒన్, టూటౌన్ సిఐలు రాఘవేందర్, నిగిడాల సురేష్‌లు సా ్వములకు ప్రత్యేక పూజలు చేసి భక ్తలకు అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ప్రతి ఒక్కరూ భకి ్తభావం పెంపొందించుకోవాలని, తద్వారా క్రమశిక్షణతో కూడిన జీవనం సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సుధీర్‌కుమార్, మున్సి పల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ ్వర్‌రావు(విష్ణు), పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బాసాని గిరి, అలయ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్లు, కౌన్సి లర్ ఇలియాస్, లక్ష్మినారాయణ, పత్తిపాటి నవాబ్, అయిల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి



*కొండమల్లేపల్లి,14,డిసెంబర్, ప్రభాతవార్త:*

ఈ నెల 26న సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఐజిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కొండమల్లేపల్లిలో జరిగిన మండల పార్టీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిన పార్టీ సిపిఐ అని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న పాలక ్వి ధా నా ల నుతిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాల కల్పనకోసం ప్రై ్వేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ దేశాన్ని అదోగతి పాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని, హామీల అమలు కోసం పోరాటాలు నిర్వహించాలని ప్రజా సమస్యలే ఎజెండా భారత కూమ్యనిసుట పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామగ్రామాన పార్టీ జెండాలు, తోరణాలతో అలంకరించి, పార్టీ జెండా ఎగురవేయాలనిఅన్నారు. ఈ సమావేశానికి శేఖర్‌చారి అధ్యక్షత వహించగా పార్టీ మండల కార్యదర్శిగుమ్ముకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, కళ్లు చరణ్‌రెడ్డి, బానావత్‌పోలాం, కురాకుల వెంకటయ్య, పంపు ధర్మయ్య, సుంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



కతెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునిల్ కొనుగోలు కార్యాలయంపై సైబర్ క్రైమ్ పోలీసులు సోదాలు నిర్వహిస్తూ ల్యాప్‌టాప్, ఫోన్లు తీసుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టి.పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి నాయకులు మందుగుల బాలక్రిష్ణ, ఎండి.అక్బర్ అలీ, జక్కిడి చంద్రారెడిడ, ఎర్రోళ్ల లింగస్వామి, రాచకొండ రమేష్ బాబు, జక్క నాగభూషణం, శివ, నవీన్, మహేశ్వరం విఘ్నేశ్వర్, ముసాఖాన్, బోయిని యాదయ్య, చిలువేరు కృష్ణ, లక్ష్మణ్, రత్తుపల్లి యాదయ్య, మల్లేశం, గోపాల్, సత్తయ్య, ఏపూరి గోపాల్, అంతటి స్వామి తదితరులున్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్ట పూజాకార్యక్రమాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపిపి

*కొండమల్లేపల్లి,14,డిసెంబర్, ప్రభాతవార్త:*

పట్ట ణంలోని వినాయకనగర్ కాలనీలోని దేవాలయంలో గత 3రోజులుగా జరుగుతన్న విగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్ట పూజాకార్యక్రమాలలో భాగంగా బుధవారం స్థానిక ఎంపిపి దూదిపాల రేఖ,శేఖర్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలే చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు మంగ్యనాయక్, సేవనాయక్, మహేందం, కార్తీక్, ఎన్ఎస్‌యుఐ స్టేట్ కోఆర్డినేటర్ ఎండి ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

*రాజపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలో ఎర్ర గోకుల గౌరమ్మ మృతి చెందగా కుటుంబానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆర్థిక సహకారంతో 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరేని నవీన్ కుమార్ పొట్ట బత్తిని వెంకటేశం శ్రీ రాముల ప్రశాంత్ కనకయ్య కాంగ్రెస్ నాయకులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## యాదాద్రిలో సీనియర్ న్యాయవాది పెంట రమేష్ ప్రత్యేక పూజలు



*రాజాపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని సీనియర్ న్యాయవాది ,రాజపేట మండల జర్నలిస్టు ఫోరం గౌరవ అధ్యక్షులు పెంట రమేష్ సుజాత దంపతులు బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. 16వ, వివాహ దినోత్సవ పురస్కరించుకొని యాదాద్రి ని దర్శించుకోగా ఆలయ అర్చకులు అష్టోత్తర పూజలు చేసి ఆశీర్వచనం చేశారు. తీర్థప్రసాదాలు అందించారు. పెంట రమేష్ దంపతులకు ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు, వ్యాపారులు, తోటి న్యాయవాదులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ కెవైసి చేయించుకోకపోతే రైతుబంధు నిలిపివేత

నడిగూడెం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

ప్రధాన మంత్రి కిసాన్‌లో ఈ కెవైసి చేయించుకోకపోతే రైతులకు యాసంగి రైతుబంధు పైకం నిలిపివేయనున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి ఎం. రాజగోపాల్‌రావు తెలిపారు. మండలంలో 919 మంది ప్రధాన మంత్రి కిసాన్‌లో ఈ కెవైసి చేయించుకోలేదన్నారు. రైతులకు పలుమార్లు తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యం చేయడంతో రైతుబంధు పైకం నిలిపివేసే అవకాశం ఉందన్నారు. పిఎం కిసాన్ పైకం కూడా రావన్నారు. వెంటనే రైతులు ఆయా గ్రామాల వసాయ విస్తరణాధికారులను సంప్రదించి ఆధార్, ఫోన్ నెంబర్లను అనుసంధానం చేయించుకోవాలన్నారు.

## గడ్డి విత్తనాలు పంపిణీకి సిద్ధం

నడిగూడెం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

స్థానిక పశు వైద్యశాలలో గడ్డి జొన్న విత్తనాలు సబ్సిడీపై పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు పశు వైద్యాధికారులు బి. అఖిల, రవికుమార్‌లు తెలిపారు. సిఎస్‌హెచ్ 24 ఎంఎఫ్ రకం 400 కెజిలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. 75 శాతం సబ్సిడీపై విత్తనాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఎకరానికి 10 నుండి 15 కెజిలు చల్లితే 50 రోజుల్లో మొదటి కోతకు గడ్డి వస్తుందని తెలిపారు. 5 కెజిల బ్యాగు రూ. 110 ధర ఉందని తెలిపారు. కావాల్సిన రైతులు పశు వైద్యశాలలో సంప్రదించాలన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు

నడిగూడెం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)



సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటి ద్వితీయ బహుమతిని సాధించారు. పర్యావరణ హితమైన సహజ ఎరువులు, దేశవాళీ ఆహార ధాన్యాలు అనే అంశంపై ఎగ్జిబిట్‌ను తయారు చేసి ప్రదర్శించగా ద్వితీయ బహుమతిని సాధించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులను బుధవారం పాఠశాలలో సామాజిక సేవా కార్యకర్త, ఎన్ఆర్ఐ జలగం సుధీర్ వారిని ఘనంగా సన్మానించారు. నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలిచ్చారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించేందుకు కృషి చేయాలన్నారు. పోటీలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభా పాటవాలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కనకమ్మ, ఉపాధ్యాయులు శ్రీకళ, చైతన్య, శైలజ, మమత, అరుణజ్యోతి, సరళాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల్లో మాలలకు ప్రాధాన్యత కల్పించాలి

కోదాడ రూరల్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)



ప్రభుత్వం దళితుల అభివృద్ధికై చేపడుతున్న సంక్షేమ పథకాల్లో మాలలకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పిడతల శ్రీను అన్నారు. బుధవారం పట్టణంలోని 35వ వార్డు అంబేద్కర్ యూత్ భవనంలో జరిగిన మాల మహానాడు సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధికై చేపడుతున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళిత బంధు, స్వంత స్థలం ఉన్న వారికి రూ. 3 లక్షలు, మూడెకరాల ప్రభుత్వ భూమి వంటి పథకాలలో మాలలకు మొదటి ప్రాధాన్యత కల్పించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లచ్చిమళ్ల రామ్మోహన్‌రావు, నియోజకవర్గ అధ్యక్షుడు పాలడుగు నాగరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాలె రామారావు, పిడతల శంకర్‌రావు, సతీష్, పుల్లయ్య, అంజయ్య, బాబూరావు, రవి స్వామి, ప్రవీణ్, పిడతల శ్రీనుబాబు, పిడతల సైదులు, కంకణాల ప్రసాద్, ఉపేందర్, వంశీ, రాజేష్, ఆనంద్‌రావు, శ్రీరాములు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

నడిగూడెం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎఎస్ఐ ఓ. జగన్నాధం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్‌లను ఎక్కువగా ఉపయోగించవద్దని సూచించారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయో, ఏ విధంగా అధిగమించాలో వివరించారు. విద్యార్థులు కూడా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేని వారు సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉన్నందున జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, కానిస్టేబుళ్లు సక్రు, వెంకటేశ్వర్లు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి

మునగాల, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)



ఈ నెల 21, 22, 23 తేదీలలో సిద్దిపేటలో నిర్వహించే 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోంపంగు రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు బచ్చుకూరి స్వరాజ్యంలు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మహాసభ పోస్టర్లను వారు ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, కార్మిక చట్టాలను కాలరాసేందుకు కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా కుదింపు చేసి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. పాలకులు అవలంబిస్తున్న విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రవి, జయరాజు, యేసు, హుస్సేన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలకోవ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

మునగాల, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని కలకోవ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న వివిధ పనులను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదిలో విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి ప్రశ్నలు అడిగారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి ఎండి సలీం షరీఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పప్పుల వీరబాబు, ఉపాధ్యాయులు వెంకన్న, వెంకటేశ్వర్లు, రజని, నాగలక్ష్మి, నరసరావు, సత్యనారాయణ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్‌లో టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

అనంతగిరి, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)



స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు బుధవారం ముగిశాయి. 21వ శతాబ్దపు ట్రాన్స్‌ఫర్ బల్ స్కిల్స్ అనే అంశంపై టాస్క్ ప్రతినిధి, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ పి. రామ్ మనోజ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో భాగంగా ఫ్లెక్సిబుల్, ప్రొడక్టివిటీ, నాయకత్వం, ఇనిషియేటివ్, సృజనాత్మకత, క్రిటికల్ థింకింగ్, సమస్య సాధనా నైపుణ్యం, సమయానుకూల నిర్ణయం, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పీచ్‌క్రాఫ్ట్, బ్యాలెన్సింగ్ ఎమోషన్స్, ఫేసింగ్ క్రిటిసిజమ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి శివప్రసాద్ శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవడం వలన తమ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి స్కిల్స్‌ను ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపివో విద్యాసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మ పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

కోదాడ టౌన్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)



వైఎస్ఆర్‌టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు షర్మిలమ్మ తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ ఇంచార్జి పచ్చిపాల వేణుయాదవ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన 1, 2, 14, 28 వార్డులకు చెందిన పలువురు టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన మహిళలు పార్టీలో చేరిన సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మళ్లీ రాజన్న సంక్షేమ రాజ్యం రావాలంటే షర్మిలమ్మ ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నెమలి సుధాకర్, నాయకులు ఎస్‌కె రహీం, కుంచం నవీన్, పల్లె సుధా, అన్నం లక్ష్మి, పగడాల వెంకటరెడ్డి, గజకంటి రవికుమార్, కోటయ్య, సంధ్య, అంజమ్మ, స్వరూప, వహీదా, అరుణ, సావిత్రి, నాగాచారి, వీరబాబు, దుర్గారావు, నాగేశ్వరరావు, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

కోదాడ రూరల్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)



తెలంగాణ సంప్రదాయంలో గ్రామదేవతలను పూజించడం ఆనవాయితీ అని, గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎంపిపి చింతా కవితారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ముత్యాలమ్మ, పోతురాజుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ దేవతలను పూజించడం తెలంగాణలో సంప్రదాయమన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి సహకరించిన దాతలు, నిర్వాహకులను ఆమె అభినందించారు. అనంతరం ఎంపిపి కవితారెడ్డికి వేదపండితులు ఆశీర్వచనం అందించగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుంకర పుల్లయ్య, అబ్బిదర్‌నాయుడు, గంధం పాండు, బత్తుల ఉపేందర్, రాజు, వెంకట్, వేదపండితులు వావిలాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



దేశ రాజధాని ఢిల్లీలో భారత రాష్ట్ర సమితిగా జాతీయ పార్టీగా గుర్తించబడిన తెరాస జాతీయ కార్యాలయం ప్రారంభోత్స వంలో పాలొన్న నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.బుధవారం పార్టీ కార్యాలయ ఏర్పాటు లో ఆయన జిల్లా నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఎమ్మెల్సీ కవిత, ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖామాత్యులు హరీష్ రావులను హుజూర్ నగర్ శాసన సభ్యులు శానంపూడి సైది రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్యలతో కలిసి జిల్లా తరఫున శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి తాము ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు.జాతీయ కార్యాలయ ప్రారంభోత్స వానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు , ప్రజా ప్రతినధులు యాదాద్రి భువనగిరి జడ్‌పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శాసన మండలి సభ్యులు కోటి రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, నాయకులు రాజవర్ధన్ రెడ్డి, రాంబాబు నాయక్ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

డిసెంబర్ 14 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్ట పల్లి లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలోపాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామా చార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో

## రాజకీయాలకు తావు లేకుండా ఇళ్ళ పంపిణీ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండు పడకల ఇళ్ళ పంపిణీ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, నిరుపేదలు, ఇళ్ళు లేనివారికి సొంత ఇంటి కలను నేరవేర్చడానికి ముఖ్యమంత్రి నేతృత్వంలో అమలవుతున్న ఈ కార్యక్రమంలో లబ్దిదారుల ఎంపికలో ఎటువంటి రాజకీయాలకు తావు లేదని నికరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం మండలంలో నిర్మాణం పూర్తి చేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇళ్ళ కొరకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని ఔరవాణి గ్రామంలో 80, బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో 150, నక్కలపల్లి గ్రామంలో 42 ఇండ్లు పూర్తి స్థాయిలో సిద్ధమయ్యాయని ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అర్హులకు అందజేస్తామని తమశిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ,ఎంపిక ప్రకియ పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మండలంలో ఎక్కడ ఎవరికి ఎటువంటి కష్టం వచ్చిందని తన దృష్టికి వచ్చినా వారికి తన వంతుగా ఆర్థిక హార్థిక సహకారాన్ని అందిస్తూ అందరివాడిలా ఉన్నారు నియోజకవర్గ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం.కరోనా కష్ట కాలం సమయం నుండి కూడా ప్రతీ ఒక్కరికి తాను సహాయ షమకారాలను అందజేస్తూ ఉన్న ప్రజా నాయకుడు వేముల.బుధవారం నార్కట్‌పల్లి మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో చెరుకు వెంకన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన అక్కడికి చేరుకుని వెంకన్న మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట స్థానిక సర్పంచ్ బింగి కొండయ్య, బింగి మహేశ్, చింత శివ శంకర్, కొరివి శివరాం, చింత సతీష్, ముద్దం నవీన్, తోట్ల సత్యనారాయణ, గట్టయ్య, బెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పెండింగ్ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 14 ప్రభాతవార్త



జిల్లాలో ఎంపిక చేసిన మోడల్ పాఠశాలలో మన ఊరు మన బడి పెండింగ్ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తిచేసి ప్రారంభానికి సన్నద్ధం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో ఎంఈఓలు,మోడల్ స్కూల్ హెడ్ మాస్టర్‌లు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి మనఊరు -మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనుల పై ఆమె సమీక్షించారు. మోడల్ పాఠశాలలను డిసెంబర్ చివరి నాటికి ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి అనుగుణంగా త్వరలో పాఠశాలకు ఫర్నిచర్, గ్రీన్ బోర్డు వస్తాయని అదనపు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు పెయింటింగ్ పకడ్బందీగా జరిగేలా అధికారులు, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెయింటింగ్ జరిగేలా పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు.రూ.30లక్షలు దాటిన పనులకు కాంట్రాక్టర్‌లు టెండర్‌లు పిలిచి ఖరారు చేయాలని సూచించారు.ఈసమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తహాశిల్దారుకు వినతి పత్రం అందజేత

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు రాష్ట్రంలో ధరణి పోర్టల్ రద్దు మరియు రైతుల రుణ మాఫీ తక్షణమే చేయాలని కోరుతూ భారతీయ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గంట్ల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు కొరివి శంకర్ మండల తహశిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని నాలుగు సంవత్స రాలు దాటుతున్నా రుణ మాఫీ చేయ్యకుండా మోసం చేస్తున్నారని కాబట్టి వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడగొట్టి తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన రమేశ్, బిజెవైఎమ్ నియోజకవర్గ కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు వనం శంకర్, ప్రకార్యదర్శి సంతోష్ రెడ్డి, మండల నాయకులు యాదగిరి రెడ్డి, అంతటి రవి , ప్రవీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బహిరంగ సభను విజయవంతం చేయండి

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎన్.ప్రసాద్

చింతపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఈ నెల 21న ఖమ్మంలో జరిగే తెలుగుదేశం పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి రా ష్ట్ర కార్యదర్శి రాటకొండ నరేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం చింతపల్లి మండలపరిధిలోని కురే మ్‌డ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రానున్నట్లు అందుకు తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తెలంగాణలో అన్ని జిలా ్లల్లో నాయకులను, కార్యకర్తలను సమా యత్తం చేస్తున్నట్లు పేర్కొనా ్నరు. అందులో భాగంగానే తిరిగి తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే దిశలోనే ఖమ్మంలో భారీ బహిరంగ సభ పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో ఏర్పాటైన తెలంగాణ ప్రాంతంలో టిఆ ర్ఎస్ ప్రభుత ్వం నేటి వరకు యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ వేయలేదన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి.రామారావు వారి ఆశయ సాధన కోసం రెండు రాష్ట్రాలలో 2024లో తెలుగుదేశంపార్టీ ఇటు తెలంగాణ, అ టు ఆంధ్రలో అధికారం చేజిక్కించుకునేందుకు టిడిపి అధినేత నారా



చం ద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జెండా ఎ గుర వేసేందుకు సమాయత్తం అవుతున్నారన్నారు. ఈనెల 21న ఖమ ్మంలో జరిగే బహిరంగ సభకు నల్లగొండ, దే వరకొండ నియోజకవర్గాల నుండి వేలాది మంది టిడిపి కార్యకర్తలు ఈ మహాసభకు హాజరై విజయవంతంచేయా లని వారు కోరారు. ఈ సమావేశంలో టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు వై.రవీందర్‌గౌడ్, జిల్లా నాయ కులు కొమ్ము యాదయ్య, రమేష్, ఎండి. సిద్ధిక్‌బాబా, యాదగిరాచారి, వనం యాదగిరి, వెంకటయ్య, కుకుడాల శ్రీను, కానుగు

## రామాలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

మఠంపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో రామాలయం గుడి నిర్మించేందుకు స్థలం కేటాయించాలని బుధవారం ఎస్సీ కాలనీవాసులు గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో గతంలో పశువుల కొట్టం కింద నిర్వహించిన స్థలం ప్రస్తుతం ఖాళీగా ఉందని, అట్టి స్థలంలో రామా లయం నిర్మించేందుకు అవకాశం కల్పించాలని, రామాలయం నిర్మాణానికి సహక రించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తుపాకుల బ్రహ ్మం, సత్తారపు శ్రీను, తుపాకుల సైదులు, పలువురు మహిళలు,కా లనీ వాసులు వినతిపత్రం సమరి ్పంచిన వారిలో ఉన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్

అర్వపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుంచమర్తి, ఉయ్యాలవాడ గ్రామంలోని అయ్యప్ప స్వాములు 41 రోజులు మండల దీక్ష పూర్తి చేసుకొని శబరిమల వెళుతున్న సందర్భంగా బుధవారం సూర్యాపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మి నరసయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట 24 వార్డు కౌన్సిలర్ బత్తుల లక్ష్మి జానీ యాదవ్, జిల్లా నాయకులు మన్నె సింహాద్రి యదవ్,రెడ్డి మల్ల పరమేష్, స్వాములు బత్తుల వెంకటరమణ చిట్టెక్కి నాగార్జున్, చిట్టెక్కి సాయికుమార్, తొట్ల రోహిత్, మన్నె ఉపేందర్, మన్నె లింగయ్య,మన్నె వెంకన్న, బత్తుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని బొంగోనిచెర్వు గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో బాలల హక్కుల సంరక్షణ కమిటీ సమావేశాన్ని గ్రామ సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాలల సంరక్షణకు సంబంధించిన గోడప్రతులు, కరదీపికను ఆవిష్కరించారు. బాలల హక్కులు కాపాడాలని, బాల్య వివాహాలు జరగకుండా చూడాలని పలు అంశాలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, అంగన్‌వాడీ టీచర్ యాదమ్మ, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, వార్డు సభ్యులు యాదిరెడ్డి, బ్రహ్మాచారి, సత్తిరెడ్డి, రాంరెడ్డి, చంద్రకళ, అనిత, యాదమ్మ, లక్ష్మి, సుమలత, లింగమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



జిల్లా కేంద్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి పరిశీలించారు. స్థానిక ఎన్‌జి కళాశాల జంక్షన్ పనులను, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, మిర్యాలగూడ రోడ్డు అభివృద్ధి, పాతబస్ స్టాండ్ లోని రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కాంట్రాక్టర్లు పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించాలి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



గత రెండు మాసాలుగా అక్టోబర్, నవంబర్ నెల ఎయిడెడ్ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించాలని, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్నటువంటి అన్ని రకాల వేతనాల బిల్లులను పాస్ చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశంలు డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా వేతనాలు లేక కనీస అవసరాలకు చాలా ఇబ్బందిగా ఉందని, బ్యాంకులలో ఇంటి రుణాల చెక్‌లు బౌన్స్ అవుతున్నాయని నిరసన చేపట్టి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. బ్యాంకు ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోవడం వలన అపరాధ రుసుములు బ్యాంకులు విధిస్తున్నాయని, ఇది చాలా కాలంగా మారి సిబిల్ స్కోర్ తగ్గడంతో భవిష్యత్ రుణాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎయిడెడ్ ఉపాధ్యాయులు రెండు మాసాల వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణ, జిల్లా కార్యదర్శులు సిహెచ్. అరుణ, నలపరాజు వెంకన్న, గేర నరసింహ, నర్రా శేఖర్‌రెడ్డి, మురళయ్య, నరసింహమూర్తి, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సాజిద్‌అలీ, భద్రయ్య, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, రఘువీరారెడ్డి, స్వరూపారాణి, లూయిస్ మేరీలు, నాగిరెడ్డి, రమణ, సిహెచ్. రవి పాల్గొన్నారు.

# బిఎస్పీలో చేరిక

*కోదాడ టౌన్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*

పట్టణానికి చెందిన 27వ వార్డు కాంగ్రెస్ నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఇంచార్జి చింతల రమేష్ బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి, రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలో చేరికలు జరుగుతున్నాయని, పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి అమోఘమన్నారు. బిఎస్పీలో అందరికీ ఆత్మగౌరవ ం దక్కుతుందన్నారు. బీసీలకు రిజర్వేషన్‌ల పెంపుకై, బిసి కుల జనగణన కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో సాలె రామారావు, వెంపటి నాగమణి, రేష్మ పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



మండలంలోని వెలిమినేడు గ్రామంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, లైంగిక వేధింపులు జరగకుండా చూడాలని, లింగ నిష్పత్తి సమానంగా ఉండేటట్లు చూడాలని, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, నాగేంద్రమ్మ, వార్డు సభ్యులు, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, మహిళ, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే సీఎం కెసిఆర్ లక్ష్యం

*శాలిగౌరారం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ అన్నారు. బుధవారం శాలిగౌరారం ప్రాజెక్టులో ప్రభుత్వం అందజేసిన 8 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ శేఖర్‌బాబు, ఎంపిటిసి జోగు సైదమ్మ శ్రీనివాస్, సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, మామిడి సర్వయ్య, మత్స్యశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

*కోదాడ రూరల్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం, సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా బయ్యారం గ్రామానికి చెందిన అనాథ వృద్ధులు పున్నె నాగు, మల్లీశ్వరిలు చలిలో వణుకుతూ తమ్మర వద్ద ఉండడంతో విషయం తెలుసుకున్న కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ సంఘ నాయకులు బుధవారం వారికి దుప్పట్లు పంపిణీ చేసి తక్షణ సహాయంగా రూ. 1500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ అనాథ వృద్ధులను అనాథాశ్రమంలో చేర్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు, సుదర్శన్‌రెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు, గడ్డం నర్సయ్య, మల్లెంపల్లి వెంకటేశ్వర్‌రావు, పోటు రంగారావు, యర్రంశెట్టి లక్ష్మీనర్సయ్య, ఒరుగంటి సత్యనారాయణ, బచ్చలకూరి జార్జి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*మునుగోడు, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



కాంగ్రెస్ వార్ రూమ్‌పై పోలీసుల దాడిని నిరసిస్తూ మండల కేంద్రంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భీమనపల్లి సైదులు, మేక ప్రదీప్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, మేకల శ్రీనివాస్‌రెడ్డి, ముచ్చపోతుల నర్సింహ, బేరి రవీందర్, ఆరెళ్ల సైదులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న, బెల్లపు బాల శివరాజు, గోవర్ధన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నా కైలాష్‌నేత అన్నారు. బుధవారం ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరి సహకారంతో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తనకు రెండోసారి టిపిసిసి అధికార ప్రతినిధిగా ఒకసారి రెండవసారి రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపిలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో పాటు అన్ని వర్గాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పనిచేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలు మోసపూరిత హామీలతో పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. అన్ని విధాలుగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ధ్వజమెత్తారు. కెసిఆర్ పాలన నిజాం నిరంకుశత్వాన్ని తలపిస్తుందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి కులాలను, మతాలను రెచ్చగొడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలకు పతనం తప్పదని హెచ్చరించారు. ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదేనని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఆదిమళ్ల శంకర్, అల్లి సుభాష్ యాదవ్, వైస్ ఎంపిపి జిల్లపల్లి పరమేష్ పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

మోతె, డిసెంబర్ 14, ప్రభాతవార్త



అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని రాంపురం గ్రామం లోని కనకదుర్గ దేవా లయంలో అయ్యప్ప స్వామి దీక్షాపరులు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. 41 రోజులు నియమ నిస్టలతో, భక్తి శ్రద్దలతో దీక్షను పురస్క రించుకొని బుధవారం గురుస్వాముల చేతుల మీదుగా ఇరుముడులను ధరించి శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కంకణాల శీను, కొర్ర దేవేందర్ నాయక్, కొర్ర దేశ నాయక్ ,భూక్య చాంప్రు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## జడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్

అర్వపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని లింగంపల్లి సైదులు ఇంట్లో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి పూజ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండలం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్, ఎంపిటిసి కనుకు పద్మ శ్రీనివాస్,నాయకులు,కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# వంగపల్లి అంజయ్య స్వామికి ఆర్యవైశ్యుల ఘన సన్మానం

యాదగిరిగుట్ట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆర్యవైశ్య కులానికి చెందిన వంగపల్లి అంజయ్య స్వామి కిబి.కే. టాలెంట్ ఎంటర్టైన్మెంట్, కన్నతల్లి ఫౌండేషన్ వారు సంయుక్తంగా అందించిన స్వామి వివేకానంద ప్రౌడ్ ఆఫ్ ఐకాన్ అవార్డు ,కెఎఫ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ,భక్తి అవార్డులను అందించడం పట్ల వైశ్య సంఘం నాయకులు బుధవారం సన్మానించి పూల మొక్కతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య కులంలో జన్మించి అనేక సేవ ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న వంగపల్లి అంజయ్య స్వామి అభినంద నీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయ కులు లెక్కలపల్లి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు ఉప్పగల్ల నరసింహులు ఉప్పగల్ల శ్రీనివాసులు, ఉప్పల రమేష్, పంతంగి చంద్రశేఖర్, నంగునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగితున్న కార్మిక నిరవధిక సమ్మె

ఆలేరు టౌన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త




ఆలేరు మున్సిపల్ పట్టణంలో తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై హమాలీ యూనియన్, ఏఐ టీయూసి జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ అధ్వర్యంలో ఏంఎల్సి పాయింట్ వద్ద నిరవధిక సమ్మె ,చేపట్టారు.ముఖ్య అతిధిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గొదా శ్రీరాములు హాజరై మాట్లాడుతూ, గతం లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక 18 నుండి 23 రూపాయలుకు ఒప్పందని అమలు చేయక నిర్లక్ష్యం వహిస్తునరాని అన్నారు. కరోనా కష్టకాలం కూడ కరోనాను అధ్య లెక్కచేయకుండా మా హమాలీ యూనియన్ పని చేశారు అని తెలంగాణ ప్రభుత్వం పెంచిన సర్ప రెట్లను ఇవ్వయకపోవడంతో, రేట్లు అమలు చేసి జీవో ఇచ్చేవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు . ఈ కార్య క్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సబ్యులు చెక్క వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు, ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు, పెరపు సిద్దులు, పరిశే సత్యనారాయణ, గజ రాజు సంపత్ పల్లె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రిలే దీక్షలు

రాజపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త



రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామల ప్రజల పరిపాలనసౌలభ్యంమేరకు గెజిట్ ను విడుదలచేయలని కోరుతు 127వ రోజు బుధవారం చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షనీలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో చిన్నగౌరయిపల్లి ఉపసర్పంచ్ గంజిపాండు కళ్లెం బిక్షపాతి భోగ సత్యనరాయణ కలకుంట్లకొమురయ్య చల్లురుచిన్నపోచయ్య యస్.కె. హుసేన్ పులినవీన్ ఎదునూరిప్రబాకర్ బండరిరాజు లెల్లపాటినర్సిరెడ్డి మదూరి ఉపేందర్ శ్యామలభాస్కర్ కటకంగణేష్ సిసశ్రీపతిగౌడ్ కటకం ప్రశాంత్ పాముసత్తయ్య మరబోయినసోమయ్య దింకేనా బలరాం కుడికల బాలనర్స్ లెల్లపాటిపాపిరెడ్డి కొన్నే యాదగిరి ఆడెపుశ్రీశేలం గుంటిలింగం తుంగరవి చెడుదుపు రామస్వామి గోళికిరన్ చెన్ననర్సింగరావు మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న ప్రభుత్వ భూములను ఫారెస్ట్ శాఖకి ఎలా దారాదత్తం చేస్తారు : నర్సింహామూర్తి

**వాజేడు ప్రభాతవార్త:** తెరాస పార్టీ భారాసగా రూపాంతరం చెందినప్పటికీ ఆదివాసీలకు ఎటువంటి భరోసా లేదని, ఇది బంజారాలకు మాత్రమే బరోసా ఇస్తోందని, ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహామూర్తి అన్నారు. ఆదివాసీ అస్థిత్వ పోరాట చైతన్య యాత్రలో భాగంగా వాజేడు మండలంలోని బుధవారం ఇప్పగూడెం, గుమ్మడి దొడ్డి గ్రామాలను సందర్శించారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసీల భూములను ప్రభుత్వం ఏవిధంగా అటవీ శాఖకు అప్పగించింది అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వలస గిరిజ నేతరుల కబ్జాలో చట్ట వ్యతిరేఖంగా ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను ప్రభుత్వం అటవీ శాఖకు ఎందుకు అప్పగించదు అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. 1/59, 1/70 చట్టాలను ఉల్లంఘించిన గిరిజనేతరులను తక్షణమే చట్ట ప్రకారం శిక్షించాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను ఇతర అవసరాలకు తీసుకోవాలి అంటే పీసా గ్రామసభ తీర్మానాలు తప్పనిసరి అన్నారు. పీసా గ్రామసభ తీర్మానాలు లేకుండా కేవలం 2013 భూసేకరణ చట్టం ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూసేకరణ చేయడం చట్ట విరుద్ధం అన్ని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత భూములుపైన ప్రభుత్వానికి ఎటువంటి హక్కు లేదు అని, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే అని ఆయన స్పష్టం చేశారు. అటవీశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు ఈ ప్రాంతంలో అమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆదివాసీ చట్టాలను ఉల్లంఘిస్తూ ఉన్నారని వ్యాఖ్యానించారు.

# తప్పుడు ప్రచారాలను మానుకోవాలి

నర్సింహులపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త



తప్పుడు ప్రచారాలను మానుకోవాలని వైస్ఎంపిపి దేవేందర్నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గ్రామంలో అకేరువ ాగుపై నిర్మించిన ఆనకట్ట షెటర్లు పటిష్టంగా ఉన్నాయని,ఎవ్వరుకూడ షెటర్లు తీయలేదని ఇట్టి చెక్డ్యాం విషయంపై కాంగ్రేస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. ఇసుక రవాణాకు బిఆర్ఎస్ నాయ కులకు ఏలాంటి సంబందం లేదన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేస్తున్న అభివృద్దిని చూసి ఓర్వలేకనే ఇలా తప్పువు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి తప్పువు ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షులు రామన్నగౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మినారాయణ, వార్డు సభ్యులు జంపయ్య, రవి, పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# సాంస్కృతిక పోటీల్లో సత్తాచాటిన జూనియర్ కాలేజీ విద్యార్థులు

స్టేషన్ఘన్పూర్, డిసెంబరు14 ప్రభాతవార్త :



కేయూ జాతీయ సేవాపథకం యువజనోత్సవాలలో భాగంగా హన్మకొండలోని పింగిలి డిగ్రీ కళాశాలలో ఇటీవల సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్టేషన్ఘన్పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామంలోని గోలిరామలింగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎన్ఎస్ఎస్ వలంటీర్ పి.సాయిగణేష్ క్లాసికల్ డాన్స్లో ప్రథమ బహుమతి సాధించాడు. అదేవిధంగా గ్రూప్ డాన్స్లో కె.తేజశ్రీ ప్రథమ బహుమతి సాధించగా, రంగోలీలో బి.సునీత ద్వితీయ బహుమతిని సాధించారు. ఈసందర్భంగా బుధవారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజిరెడ్డి, ఎన్ఎస్ఎస్పీవో జి.కమలాకర్, సిహెచ్.లావణ్య, ఉపాధ్యాయ సిబ్బంది బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పాలకుర్తి, డిసెంబరు14 ప్రభాతవార్త :

ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎంఎస్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తినేని సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని వావిలాల గ్రామంలో మూలమలుపుల వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా నివారణ కొరకు ఎంఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ సత్యనారాయణ గ్రామపంచాయతీకి బారికేడ్లను అందించి రగామ సర్పంచ్ గంటపద్మ భాస్కర్తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపా ధ్యాయులు దొంగరి సోమయ్య, దొంగరి మహేష్, జి.అజయ్, ఎం.సాగర్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**దేవరుప్పుల, డిసెంబరు14 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఆదేశాల మేరకు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని సర్పంచ్ పోతిరెడ్డి బెల్లేనరెడ్డి తెలిపారు. మండలంలోని కడవెండి గ్రామంలో ఇటీవల ప్రైవేటు ఆస్పత్రిలో డబ్బులు వెచ్చించి చికిత్స చేసుకోగా అయని ఖర్చులలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదా రులకు ఇంటికి వెళ్లి అందచేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సుగిగెల అంజయ్యకు రూ.55వేలు, నక్కరేణుక కొమరయ్యకు రూ.20వేలువిలవ గల చెక్కులను అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్, ఉపసర్పంచ్ కాశబోయిన నాగేష్, దుబ్బాక రత్నాకర్రెడ్డి, నక్కరమేష్, హనుమంతు, మునగాల లక్ష్మీనారాయణ, దొంటిక మహేష్, రఫీల్రెడ్డి, మహేష్, పెద్ది ఎల్లేశ్, అశోక్ పాల్గొన్నారు.

# పెరిగిన కూలీ రేట్ల జీఓను విడుదల చేయాలి

## సివిల్ సప్లయి హమాలీల నిరవధిక సమ్మె

*భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*




సివిల్ సప్లయి కమీషనర్, చైర్మన్ మరియు ఏఐటియుసి యూనియన్ రాష్ట్ర నాయకుల సమక్షంలో జరిగిన సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెరిగిన కూలీ రేట్ల పెంపు జీఓను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెంచిన కూలీరేట్ల జిఓను విడుదల చేయాలని ఏఐటియుసి ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీలు తమ ఎగుమతి, దిగుమతి పనులను నిలుపుదలచేసి సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ సివిల్ సప్లయి కార్పోరేష్ కార్మికుల వేతన ఒప్పందం డిసెంబర్ 2021తో ముగిసిన జనవరి 1వ తేది నుండి నూతన ఒప్పందం అమల్లోకి రావలసివున్నా నేటికీ ప్రభుత్వం అమలు చేయడంలేదని అన్నారు. యూనియన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయి కార్పోరేషన్ పైన ఒత్తిడి చేసిన సందర్భంలో గత ఆగస్టు నెలలో రాష్ట్ర కమీషనర్ కార్యాలయంలో యూనియన్ నాయకుల ఆద్వర్యంలో చర్చలు జరిగి ఒప్పందం కుదిరింది. కుదిరినటువంటి ఒప్పందం జీఓ రూపంలో రావలసిన 4 నెలలుగా జీఓ ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు. నిత్యవసర సరుకులు ధరలు రోజు రోజుకు పెరిగిపోతుంటే హమాలీల రేట్లు పెంచకుండా తాత్సారం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. హామాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బోనస్ రూ.10 వేలు ఇవ్వాలని, భువనగిరిలో సొంత గోడౌన్ నిర్మించాలని, అందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, మహిళ స్వీపర్లకు కనీస వేతనం రూ.10 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, ఏఐటియుసి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వల్దాస్ నర్సింహ, సామల శోభన్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల బాస్కర్, హమాలీ యూనియన్ నాయకులు మామిండ్ల సత్యనారాయణ, చొప్పరి సత్తయ్య, బొజ్జ గణేష్, రాజు, జగన్, కిష్టయ్య, జహంగీర్, శాంతమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రయాణికుల సమస్యలు తీర్చాలి

*భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*



డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటీవ్ కమిటి సమావేశం బుధవారం సికింద్రాబాద్‌లోని రైల్వే సంచలన భవన్‌లో అభయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌యుసిసి కమిటి సభ్యులు, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, భువనగిరి పార్లమెంటు పరిధిలోని రైల్వేకు సందించిన విషయాలు అజెండాలో చర్చించి డిఆర్ఎం దృష్టికి తీసుకువచ్చారు. భువనగిరి రైల్వే స్టేషన్ వద్ద అర్బన్ కాలనీలో ఆసియా ఖండంలో అతిపెద్దది రైల్వే గేట్ ఉండడం వల్ల అక్కడ నివసించే వారు రైళ్లు వెళ్తున్నప్పుడు గేటు వేయడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇక్కడ ఫ్లైఓవర్ మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని సూచించారు. అలాగే పార్లమెంట్ పరిధి నుండి సుమారు 10 వేల మంది నిరుద్యోగ యువతి,యువకులు ప్రయాణం చేస్తున్నారని, రైల్వే స్టేషన్‌లో మంచినీటి వసతి, టాయిలెట్లు సరిగ్గాలేవని వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. అలాగే తిరుపతి వెల్లడానికి భువనగిరిలో పద్మావతి ట్రైన్‌ను ఆపాలని, ఢిల్లీకి వెళ్లడానికి తెలంగాణ, నాగ్‌పూర్ ట్రైన్‌లను ఆపాలని కోరారు. అలాగే రిజర్వేషన్ కౌంటర్ మరొకటి ఓపెన్ చేయాలని, ప్రయాణికులు, సీనియర్ సిటీజన్స్ మరో ఫ్లాట్‌ఫామ్ మీదికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని వారి కోసం లిఫ్టుఅయిన, ఎస్కాలేటర్ అయినా పెట్టాలన్నారు. భువనగిరిలో నిరుద్యోగ యువతి యువకులకు వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని సూచించారు.

# ఖోఖోలో విజేతగా ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు

*భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*




41వ జూనియర్ బాలబాలికల ఖోఖో చాంపీయన్‌షిప్ రాష్ట్ర పోటీలు హైదరాబాద్ కేంద్రంలోని కాంటోన్మెంట్ గ్రౌండ్‌లో ఈ నెల 9 నుండి 11 వరకు నిర్వహించిన పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించిందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి పేర్కొన్నారు. డిసెంబర్ 8న యాదాద్రి జిల్లా యువజన క్రీడల అధికారి, అడీషనల్ కలెక్టర్ దీపక్‌తివారి చేతులమీదుగా క్రీడా దస్తువులు బహుకరించి ప్రథమ స్థానంలో రావాలని కోరగా ఉమ్మడి నల్లగొండ బాలికల జట్టు మొదటి స్థానం పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దనుంజయ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నైపుణ్యం ప్రదర్శించిన ఎం.అర్చనా జ్యోతి, ఎన్.శ్రవంతి, కె.అభినయశ్రీ, ఏ.అనూష, ఆర్.వసంతలు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 26 నుండి 30 వరకు వెస్ట్‌బెంగాల్ బనేశ్వరియాలో జరుగుతున్న 44వ నేషనల్ ఖోఖో చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల అధికారి కె.ఈశ్వర్‌గౌడ్, అనాజిపురం సర్పంచ్ ఏనుదూరి ప్రేమలత, ఎంపిటిసి గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి స్టాలిన్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, జిల్లా గ్రంథాలయ సమితి చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతుసమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, పలు క్రీడాకారుల అధ్యక్ష,కార్యదర్శులు పి.రమేష్‌రెడ్డి, ఏ.విజయ్, ఎన్.నాగేశ్వర్‌రావు, కె.మురళి, పి.శ్రీశైలం, ఎస్.పవణ్, సుధాకర్, కెతావత్ సరళలు అభినందించారు.

## ఘనంగా జిట్టా జన్మదిన వేడుకలు

*బీబీనగర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*



బీజెపి రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు పోటోల్ల శ్యాంగౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణకు గజమాల వేసి, ఖడ్గం బహుకరించి కేక్ కట్ చేయించారు. అనంతరం పాటల సీడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, చింతల లక్ష్మినారాయణ, సోమారం శంకర్, ఖడెం సాయిలు, సామల ప్రవీణ్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, శేఖర్, జాన మల్లేశ్, రవి, చెరుకు బాల్‌రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ బ్యాక్ ఆఫీస్‌పైన పోలీసుల దాడికి నిరసనగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తి ఆద్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ముచ్చాల మనోజ్‌కుమార్, కోట స్వామి, డి.రాములు, మజర్, కొల్లోరి రాజు, చుక్కల వెంకటేశ్, ఈరపాక నర్సింహ, శ్రీశైలం, నుచ్చు నాగయ్య, కైరంకొండ వెంకటేష్, ఉపెందర్, నతీష్ తదితరులు పాల్గొన్నారు

## బద్దం రవీందర్‌రెడ్డి సేవలు చిరస్మరనీయం

*భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం రవీందర్‌రెడ్డి మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. కాగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ ఆద్వర్యంలో బద్దం రవీందర్‌రెడ్డికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోతనాక్ ప్రమోద్‌కుమార్, పిసిసి మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ రవీందర్‌రెడ్డి సేవలు చిరస్మరనీయం పేర్కొన్నారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బీస్కుంట్ల సత్యనారాయణ, అవేజ్ చిస్తీ, కృష్ణ యాదవ్, సలుద్దిన్, కోట స్వామి, జగన్, మత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిట్టా జన్మదిన వేడుకలు

*భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*



బిజెపి రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణరెడ్డి జన్మదిన వేడుకలను ఆయన ఫామ్‌హౌజ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బారీ కేక్ కట్‌చేసి శాలువాలతో సన్మానించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, సురకంటి జంగారెడ్డి, రత్నపురం శ్రీనివాస్, చింతల లక్ష్మినారాయణ, శీలం క్రాంతిరెడ్డి, సోమవరం శ్యాంసుందర్, సేవర్తి మదు, యాస సంతోష్‌రెడ్డి, పడమటి జైపాల్‌రెడ్డి, జిట్ట మదుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు

*భువనగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*



భువనగిరి పట్టణంలోని టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి బావమరిది వివాహానికి మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, టిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు ఏవి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. మండల పార్టీ అద్యక్షులు జనగాం పాండు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, కస్తూరి పాండు, యాకల ఆనందం గౌడ్ పాల్గొన్నారు.